


# విజయభాను

44th వార్షికోత్సవం విజయభాను

విశాఖపట్నం, గురువారం 05-08-2021 | VIJAYABHANU DAILY * VISAKHAPATNAM | సంపుటి : 44 సంచిక : 279 పేజీలు : 8 వెల : 1 రూపాయి



## ఇక 'పసిడి' పట్టే..

భారత్‌కు కనీసం రజతం ఖాయం చేసిన కుస్తీవీరుడు రవి

తొమ్మిదేళ్ల తర్వాత రెజ్లింగ్‌లో ఫైనల్‌కు భారత రెజ్లర్

వార్త 8లో...



## పంచ్ విసిరి..

ఆడపిల్లలకు ప్రేరణగా నిలిచావ్..!

కాంస్య పతకాన్ని అందించిన బాక్సర్‌పై ప్రముఖుల ప్రశంసలు

వార్త 8లో...

### విద్యార్థుల నిష్పత్తికి తగినట్లుగా

# టీచర్లను ఉంచాలి

నూతన విద్యా విధానంపై అందరిలోనూ అవగాహన తేవాలి

తెలుగును తప్పనిసరి సబ్జెక్ట్‌గా బోధించాలి

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి



అమరావతి: స్కూళ్లలో విద్యార్థుల నిష్పత్తికి తగినట్లుగా టీచర్లను ఉంచాలని, టీచర్ల అనుభవం, బోధనలో వారికున్న నైపుణ్యాన్ని వినియోగించుకోవాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తెలిపారు. సీఎం వైఎస్ జగన్ తాడేపల్లిలోని తన క్యాంప్ కార్యాలయంలో విద్యాశాఖపై బుధవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్కూళ్ల వర్గీకరణకు తగినట్టుగా టీచర్లను పెట్టాలని, విద్యార్థుల నిష్పత్తికి తగినట్టుగా టీచర్లను ఉంచాలని అధికారులను ఆదేశించారు. టీచర్లకున్న అనుభవాన్ని, బోధనలో వారికున్న నైపుణ్యాన్ని వినియోగించుకోవాలని అధికారులకు సూచించారు. ఈనెల 16న పశ్చిమగోదావరి జిల్లాలో విద్యా కానుక ప్రారంభం కానుందని తెలిపారు. విద్యార్థుల సంఖ్యకు తగినట్టుగా

తరువాయి 2లో..

## ఘనంగా వాగ్గేయకారుడు, ప్రజా కవి వంగపండు ప్రసాదరావు వర్ధంతి సభ

"శ్రీ బాడ సూరయ్య" కు శ్రీ వంగపండు ప్రసాదరావు జానపద పురస్కారం



విశాఖపట్నం : గొప్ప వాగ్గేయకారుడు, ప్రజా కవి (వంగపండు ప్రసాదరావు) అని, వారు పేద ప్రజల కోసం ఎన్నో పద్యాలు, పాటలు వ్రాసి పాడారని వారి వర్ధంతి కార్యక్రమం సందర్భంగా రాష్ట్ర పర్యాటక మరియు సాంస్కృతిక శాఖా మాత్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు తెలిపారు. బుధవారం ఉదయం స్థానిక వి.ఎం.ఆర్.డి.ఎ. బాలల ప్రాంగణంలో ప్రముఖ వాగ్గేయకారుడు,

### గవర్నర్ బిశ్వభూషణ్‌తో ముగిసిన

## సీఎం జగన్ భేటీ



విజయవాడ: ఆంధ్రప్రదేశ్ గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్‌తో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి భేటీ ముగిసింది. సీఎం జగన్ గవర్నర్ బిశ్వభూషణ్‌తో ఈ సాయంత్రం మర్యాదపూర్వకంగా భేటీ అయిన సంగతి తెలిసిందే. అంతకుముందు సీఎం జగన్ దంపతులు గవర్నర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మంగళవారం గవర్నర్ బిశ్వభూషణ్ పుట్టినరోజు.. కోవిడ్ కారణంగా ఆయన పుట్టినరోజు వేడుకలకు దూరంగా ఉన్న విషయం విధితమే.

### కోవిడ్ మృతుల కుటుంబాలకు

## నష్టపరిహారంపై సంప్రదింపులు

రాజ్యసభలో విజయసాయి రెడ్డి ప్రశ్నకు మంత్రి జవాబు



న్యూఢిల్లీ : కోవిడ్ మృతుల కుటుంబాలకు నష్టపరిహారం చెల్లించే అంశంపై సంప్రదింపులు జరుపుతున్నట్లు హెూం వ్యవహారాల శాఖ సహాయ మంత్రి నిత్యానంద్ రాయ్ వెల్లడించారు. సుప్రీం కోర్టు ఆదేశించిన విధంగా కోవిడ్ మృతుల కుటుంబాలకు జాతీయ విపత్తుల సహాయ నిధి నుంచి ఎక్స్‌గ్రేషియో చెల్లించే అంశం ప్రభుత్వ పరిశీలనలో ఉందా అని బుధవారం రాజ్యసభలో వైస్సార్సీపీ సభ్యులు వి.విజయసాయి రెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి రాతపూర్వకంగా జవాబిస్తూ ఈ విషయం తెలిపారు. గౌరవ్ కుమార్ బన్సాల్ వర్సెస్ కేంద్ర ప్రభుత్వం కేసులో ఈ ఏడాది జూన్ 30న సుప్రీం కోర్టు తీర్పు చెబుతూ కోవిడ్ మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించే అంశంపై మార్గదర్శకాలను రూపొందించాల్సిందిగా నేషనల్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ (ఎన్‌డీఎంఏ)ను ఆదేశించినట్లు మంత్రి చెప్పారు. సుప్రీం కోర్టు

తరువాయి 2లో..

## కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలాసీతారామన్‌ను కలిసిన మంత్రి బుగ్గన



( ఫైల్ ఫోటో )

ఢిల్లీ: కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌ను ఏపీ ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్, వైఎస్సార్‌సీపీ లోక్‌సభ పక్ష నేత మిథున్‌రెడ్డి, ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆదిత్యనాథ్ దాస్ బుధవారం ఢిల్లీలో కలిశారు. ఈ సందర్భంగా వారు ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించిన పలు అంశాలపై చర్చించారు.

# ప్రతి వారం పురోగతి పెరగాలి

- మంజూరు చేసిన ప్రతి పని ప్రారంభించాలి
- డిజిటల్ లైబ్రెరీలకు భూ సేకరణ
- గణాంకాలు చూపిస్తె క్రాస్ చెక్
- ఈ నెల 18 నుంచి పాల సేకరణ

జిల్లా కలెక్టర్ ఎ.మల్లిఖార్జున



విశాఖపట్నం : భవన నిర్మాణాలను వేగంగా నిర్దేశించిన సమయానికి పూర్తి చేసి ప్రతీ వారం పురోగతి సాధించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లిఖార్జున స్పష్టమైన ఆద్శేలు జారీ చేసారు. అభివృద్ధి పనుల్లో ప్రతీ వారం ప్రోగ్రస్ చూపించాలని గణాంకాలు చూపిసై క్రాస్ చెక్ చేయిస్తానన్నారు. బుధవారం కలెక్టర్ కార్యాలయం సమావేశమందిరం నుండి , ఉపాధి హామి పనులు, మనబడి, నాడు నేడు, రైతు భరోసా కేంద్రాల నిర్మాణాలు ,వై ఎస్ ఆర్ హైల్త్ క్లీనిక్ లు, అంగన్వాడీ కేంద్రాలు, జగనన్న పచ్చతోరణం, పశుగ్రాస పెంపకం, స్పందన ఫిర్యాదుల పరిష్కారం, జనగన్న పాలవెల్లువ పై జిల్లా అధికారులు, మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామిలో చేపట్టి పూర్తి చేసిన పనుల స్ధాయిలకు ఎక్సపెండిచర్ బుక్ చేయాలని ఆదేశించారు. మంజూరు చేసిన ప్రతి పని ప్రారంభించాలని చెప్పారు. మనబడి నాడు నేడు పనులు, రైతు భరోసా కేంద్రాలు, గ్రామ సచివాలయాల భవన నిర్మాణాలు సకాలంలో పూర్తి చేయడానికి ప్రత్యేక దృష్టి సారించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వై ఎస్ ఆర్ డిజిటల్ లైబ్రెరీలు నిర్మాణానికి అవసరమైన స్థలాలను గుర్తించాలని తాహశీల్ధారులకు సూచించారు. ఉపాధి హామి పథకంలో రూ. 2 కోట్ల 34 లక్షలు లేబర్ బడ్జెట్ లక్ష్యంగా నిర్దేశించామని, జూలై నాటికి రూ. 1కోటి 64 లక్షలు పూర్తి చేసారని అన్నారు. ఈ నెలాఖరు నాటికి మొక్కలు నాటే ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు. పశుగ్రాస పెంపకంపై పశుసంవర్ధక శాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. పశుగ్రాసం పెంపకంపై డ్వామా, పశుసంవర్ధక శాఖ అధికారులు రైతులకు అవగాహన కల్పించాలన్నారు. వై ఎస్ ఆర్ జలకళ ప్రోగ్రాంలో 344 బోర్ వెల్స్ వేశామని డ్వామా పి.డి. వివరించారు. అర్బన్ ప్రాంతాలలో జరుగుతున్న మనబడి నాడు - నేడు , అంగన్వాడీ కేంద్రాల నిర్మాణాలపై ఆరాతీసారు.

### ఈ నెల 18వ తేది నుంచి పాలసేకరణ

జగనన్న పాల వెల్లువ - ఆంధ్రప్రదేశ్ అమూల్ ప్రాజెక్టులో ఈ నెల 18వ తేదీ నుంచి పాలసేకరణ ప్రారంభిస్తామన్నారు. మహిళా సంఘాలతో డైరీ ఏర్పాటు చేస్తామన్నారు. మొదటి దశలో 123 గ్రామాల్లో పాలు సేకరిస్తారని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ పి. అరుణ్ బాబు, పంచాయితీ రాజ్ ఎస్ ఇ సుధాకర్ రెడ్డి, డ్వామా పి.డి. ఇ. సందీప్, డి ఇ ఓ లింగేశ్వరరెడ్డి, పశుసంవర్ధక శాఖ ఉపసంచాలకులు డా.ఎన్. కరుణాకరరావు, పంచాయితీ రాజ్ పి .ఐ.యు. ఈ ఈ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



## తల్లి పాల పై జిమ్సర్ కమ్యూనిటీ వైద్యుల అవగాహన



సాగర్‌నగర్ : తల్లి పాల ద్వారా పిల్లలకు కలిగే ఆరోగ్యంపై గీతం విశ్వవిద్యాలయం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ అండ్ రీసెర్చ్ (జిమ్సర్) సామాజిక వైద్య విభాగం (కమ్యూనిటీ మెడిసిన్) ఆధ్వర్యంలో స్థానిక మొదవలస గ్రామంలో బుధవారం తేది: 04-08-2021న ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.స్థానిక గ్రామంలోని మహిళలకు ముఖ్యంగా చిన్న పిల్లల తల్లులకు తల్లి పాలు బిడ్డకు వ్యాధి నిరోధక శక్తిని ఇవ్వటంతో పాటు జీవితాంతం రక్షణ కవచంగా ఉపయోగ పడతాయని వైద్యులు వివరించారు. పోత పాల స్థానంలో తల్లిపాలు బిడ్డకు అందడం తల్లికి, బిడ్డకు ఆరోగ్యాన్ని చేకుర్చుతుందని జిమ్సర్ కమ్యూనిటి విభాగం అధిపతి డాక్టర్ నాగమని తెలిపారు. వైద్య నిపుణులు డాక్టర్ జి.చైతన్య, డాక్టర్ పి.శ్రీనివాస్ తదితరులు పాల్గొని ప్రపంచ వ్యాప్తంగా తల్లి పాల గురించి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని వివరించారు. తల్లి పాల వారోత్సవాల సందర్భంగా జిమ్సర్ వైద్యులు స్థానిక గ్రామస్తుల ఇళ్ళకు వెళ్ళి అవగాహన కల్పించారు.

## గీతం బిఫార్మశీ అడ్మిషన్లు

సాగర్‌నగర్ : గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫార్మశీ ద్వారా 2021 విద్యా సంవత్సరానికి బి.ఫార్మశీ, ఎమ్.ఫార్మశీ కోర్సులలో అడ్మిషన్లు నిర్వహి స్తున్నట్లు ఇనిస్టిట్యూట్ డీన్ ప్రొఫెసర్ ఎస్.గణపతి బుధవారం తెలిపారు. ఎమ్. ఫార్మశీలో ఫార్మస్యూటికల్ ఎనాలసిస్, ఫార్మస్యూటికల్ కెమిస్ట్రీ, ఫార్మస్యూటికల్ క్వాలిటీ ఎస్యూరెన్స్, ఫార్మస్యూటిక్స్, ఫార్మకాలజీ స్పెషలైజేషన్‌లను ఆఫర్ చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ఫార్మశీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా, ఆల్ ఇండియా కౌన్సిల్ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ (ఎఐసిటిఇ)ల గుర్తింపుతో నిర్వహిస్తున్న ఈ కోర్సులను పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్దునట్లు ఆయన పేర్కొన్నారు. బిఫార్మశీ కోర్సులో ప్రవేశానికి ఇంటర్‌మీడియట్ లేదా తత్సమాన పరీక్షలో బైపిసి లేదా ఎమ్‌పిసి సబ్జెక్టులలో 50 శాతం మార్కులతో ఉత్తీర్ణత సాధించిన వారు అర్హులని, ఎమ్‌ఫార్మశీ కోర్సులలో ప్రవేశానికి బి.ఫార్మశీలో 50 శాతం ఉత్తీర్ణత సాధించిన వారు అర్హులని తెలిపారు.

జాతీయ స్థాయిలో జరిగే జి.ప్యాట్ 2021లో ఉత్తీర్ణత సాధించిన వారకి నేరుగా ప్రవేశం కల్పిస్తామన్నారు ఇతర వివరాలకు గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫార్మశీను సంప్రదించాల్సిందిగా సూచించారు.

ఔషధ పరిశ్రమల రంగంలో కీలకంగా భావించే నాణ్యత పరమైన అంశాలు ఔషధ నియంత్రణ, మెడికల్ కెమిస్ట్రీ, క్లీనికల్ ట్రయల్స్, ఔషధ ఫార్ములా అభివృద్ధి, ఔషధాల ప్యాకింగ్ మరియు లేబిలింగ్, ఫార్మశీ నిర్వహణ తదితర అంశాలపై శిక్షణ ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫార్మశీ అనుగుణంగా అధునాతన ప్రయోగశాలలతో పాటు ఉద్యోగ శిక్షణ కేంద్రం ఏర్పాటు చేశామని పేర్కొన్నారు.

## కంగ్రాట్స్ లవ్లీనా : సీఎం వైఎస్ జగన్




అమరావతి: టోక్యో ఒలింపిక్స్‌లో కాంస్య పతకం సాధించిన భారత మహిళా బాక్సర్ లవ్లీనా బొర్గొహెయిన్‌కు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. పాల్గొన్న తొలి ఒలింపిక్స్‌లోనే పతకం గెలుపొందేందుకు ఆమె పోరాడిన తీరు అద్భుతమని కొనియాడారు. ఎల్లప్పుడూ ఇలాగే గొప్పగా ఆడుతూ.. యువ క్రీడామణులకు, యువతకు స్ఫూర్తిగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ మేరకు సీఎం జగన్ బుధవారం ట్వీట్ చేశారు. కాగా బుధవారం జరిగిన సెమీ ఫైనల్‌లో లవ్లీనా, టర్కీ బాక్సర్ బుసేనాజ్ చేతిలో ఓడి పోయిన విషయం తెలిసిందే. అయితే, ఇటీవల జరిగిన క్వార్టర్ ఫైనల్‌లో చిన్‌చెన్‌పై విజయం సాధించి ఆమె కాంస్య పతకం ఖాయం చేసుకున్నారు. తద్వారా ఒలింపిక్స్‌లో మెడల్ గెలిచిన మూడో భారత బాక్సర్‌గా లవ్లీనా నిలిచారు.

అంతకు ముందు విజేందర్ సింగ్, మేరీ కోమ్ ఈ ఘనత సాధించారు. ఈ క్రమంలో సోషల్ మీడియా వేదికగా ఆమెకు శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి.

## కూ యాప్ ద్వారా ప్రజలకు మరింత చేరువగా సీఎం జగన్



అమరావతి: దేశవ్యాప్తంగా పలువురు ప్రముఖుల బాటలో ఆంధ్రప్రదేశ్ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కూడా కూ యాప్ ద్వారా ప్రజలకు మరింత చేరువ కానున్నారు. ఈ వివరాలను యాప్ ప్రతినిధులు ఓ పత్రికా ప్రకటనలో తెలిపారు. భారత మైక్రో బ్లాగింగ్, సోషల్ నెట్‌వర్కింగ్ ప్లాట్‌ఫామ్ అయిన కూ యాప్... వినియోగదారులకు స్థానిక భాషలలో సైతం ఇంటరాక్ట్ అయ్యే అవకాశం కల్పిస్తోంది. ఏపీ ముఖ్యమంత్రితో పాటు సీఎంఓ కార్యాలయం, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ, ఏపీ డిజిటల్ కార్పొరేషన్ కూడా ఈ సోషల్ వేదికపై తమ అధికారిక ఖాతాలను ప్రారంభించాయి. ఇకపై తెలుగులోనే సీఎం జగన్ మోహన్‌రెడ్డి ప్రజలతో ఇంటరాక్ట్ అవుతారని, ప్రజలు తమ సీఎంతో https://www.kooapp.com/profile/ysjagan ద్వారా చేరువ కావచ్చునని యాప్ ప్రతినిధులు వివరించారు. ఈ సందర్భంగా సంస్థ సీఇఓ రాధాకృష్ణ, సహ వ్యవస్థాపకులు మయాంక్ బిడావత్తలు మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్ తమ సోషల్ వేదిక ద్వారా ప్రజలతో ఇంటరాక్ట్ అవుతుండడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగువారికి ఇది ఎంతో ఉపయుక్తమైన అంశమని అభిప్రాయపడ్డారు. సినీనటులు తనికెళ్ల భరణి, భాజాపా నేత విజయశాంతి, ఎల్బీ శ్రీరాం, సినీ నటి ఈషారెబ్బా, అనుష్క శెట్టి, నాగశౌర్య తదితరులు కూడా కూ యాప్‌లో తాజాగా ఖాతా తెరిచారన్నారు.

## గోబర్ గ్యాస్, సేంద్రియ ఎరువుల ఉత్పత్తికి ప్లాంట్ల ఏర్పాటు



అమరావతి: ఆంధ్రప్రదేశ్ లోని గ్రామీణ ప్రాంతాల్లో పశు, వ్యవసాయ వ్యర్థాల నుంచి సంప్రదాయేతర ఇంధన వనరులు, సేంద్రియ ఎరువుల ఉత్పత్తి కోసం కేంద్రప్రభుత్వం నిర్దేశించిన గోబర్-ధన్ పథకంను పైలెట్ ప్రాజెక్ట్ గా నాలుగు జిల్లాల్లో అమలు చేయనున్నట్లు రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రిపెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తెలిపారు. గాల్వనైజింగ్ ఆర్గానిక్ బయో అగ్రో రిసోర్స్ (గోబర్) ధన్ పథకంపై కేంద్ర జలశక్తి మంత్రిత్వశాఖ అధికారులతో కలిసి కేంద్రమంత్రి గజేంద్రసింగ్ షెకావత్ వివిధ రాష్ట్రాలకు చెందిన గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ శాఖ మంత్రులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. క్యాంప్ కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో గోబర్ ధన్ పథకం కింద పశు వ్యర్థాలు, వ్యవసాయ వ్యర్థాలను కూడా సరైన పద్ధతుల్లో వినియోగించుకునేందుకు ఇప్పటికే రాష్ట్రప్రభుత్వం ఒక కార్యచరణను రూపొందించినట్లు వెల్లడించారు. కృష్ణ, అనంతపురం, కర్నూలు, చిత్తూరు జిల్లాల్లో పైలెట్ ప్రాజెక్ట్ గా ఈ పథకంను అమలు చేసేందుకు అన్ని చర్యలు తీసుకున్నామని తెలిపారు. గోబర్ ధన్ పథకం అమలులో భాగంగా రాష్ట్ర స్థాయిలో అపెక్స్, అడ్వయిజరీ కమిటీని ఏర్పాటు చేస్తున్నామని, జిల్లా స్థాయిలో కలెక్టర్ల నేతృత్వంలో వ్యవసాయ, పశుసంవర్థక, పాల ఉత్పత్తిదారుల సంఘాలు, స్వయం సహాయక సంఘాల భాగస్వామ్యంతో ఈ పథకంను ముందుకు తీసుకువెళ్ళేందుకు కమిటీలను ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఈ కమిటీలను పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, ఆర్‌డబ్ల్యుఎస్ విభాగాలు సమన్వయం చేస్తాయని వివరించారు.

గోబర్ ధన్ కోసం ప్రతి జిల్లాకు రూ.50 లక్షలు కేటాయించినట్లు మంత్రి పెద్దిరెడ్డి తెలిపారు.

## ఏపీ హస్తకళ అభివృద్ధి సంస్థ చైర్మన్‌గా బి.విజయలక్ష్మి ప్రమాణస్వీకారం




అమరావతి: ఆంధ్ర ప్రదేశ్ హస్తకళ అభివృద్ధి సంస్థ చైర్మన్‌గా బి.విజయలక్ష్మి బుధవారం ప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సీఎం జగన్ రాష్ట్రంలో మహిళలకు పెద్దపీట వేశారని కొనియాడారు. రాష్ట్రంలో హస్తకళల అభివృద్ధికి తన వంతు కృషిచేస్తానని హామీ ఇచ్చారు. హస్తకళలు భారత దేశానికి వెన్నెముక లాంటిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు సుధీర్‌రెడ్డి, రవీంద్రనాథ్, వ్యవసాయశాఖ సలహాదారుడు అంబటి కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

## ఏపీలో కొత్తగా 2,442 కేసులు..



అమరావతి: ఆంధ్రప్రదేశ్ లో కరోనా ఉధృతి కొనసాగుతుంది. గడిచిన 24 గంటల్లో ఏపీలో 85,822 మందికి కరోనా పరీక్షలు నిర్వహించగా 2,442 మందికి కరోనా పాజిటివ్‌గా నిర్ధారణ అయ్యింది. గత 24 గంటలలో కరోనా బారిన పడి 16 మంది మృత్యువాతపడ్డారు. దీంతో మొత్తం మరణాల సంఖ్య 13,444 కు చేరింది. గడిచిన 24 గంటల్లో 2,412 మంది కోవిడ్ నుంచి కోలుకుని క్షేమంగా డిశ్చార్జ్ అవ్వగా, ఇప్పటివరకు 19,40,368 మంది డిశ్చార్జ్ అయ్యారు. ఈ మేరకు రాష్ట్ర వైద్యారోగ్య శాఖ బుధవారం కరోనాపై హెల్త్ బులెటిన్ విడుదల చేసింది. ఏపీలో ప్రస్తుతం 20,184 కరోనా కేసులు యాక్టివ్‌గా ఉన్నాయి. దీంతో రాష్ట్రంలో పాజిటివ్ కేసుల సంఖ్య 19,73,996 కు చేరింది. ఏపీలో ఇప్పటి వరకు 2,48,63,968 కరోనా నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు.

## ఏపీ అభ్యంతరాలపై కృష్ణా బోర్డు వివరణ కోరిన ఎన్జీటీ

చెన్నై/ అమరావతి: రాయలసీమ ఎత్తిపోతల పథకంపై నేషనల్ గ్రీన్ ట్రిబ్యూనల్(ఎన్జీటీ) బుధవారం విచారణ చేపట్టింది. ప్రాజెక్ట్ తనిఖీ బృందంలో తెలంగాణ స్థానికత ఉన్న సీడబ్ల్యూసీ అధికారిపై ఏపీ ప్రభుత్వం అభ్యంతరం వ్యక్తం చేసింది. అయితే ఈ అంశంపై విచారణ చేపట్టిన జస్టిస్ రామకృష్ణన్, ఎక్స్‌పర్ట్ మెంబర్ డాక్టర్ సత్యగోపాల్‌తో కూడిన ఎన్జీటీ చెన్నై బెంచ్ ఏపీ అభ్యంతరాలపై కృష్ణా బోర్డు వివరణ కోరింది. దీంతో తెలుగు రాష్ట్రాల వ్యక్తులు లేకుండా తనిఖీకి వెళ్లేందుకు సిద్ధమని కృష్ణా బోర్డు పేర్కొంది. ఈనెల 9న నివేదిక అందజేయాలని ఎన్జీటీ కృష్ణా బోర్డును ఆదేశించింది.

మొదటి పేజీ తరువాయి

## విద్యార్థుల నిష్పత్తికి తగినట్లుగా టీచర్లను ఉంచాలి

టీచర్లను ఉంచడంపై తయారుచేసిన ప్రతిపాదనలను అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు.

నూతన విద్యావిధానం స్కూళ్లను 6 రకాలుగా వర్గీకరణ

శాటిలైట్ స్కూల్స్ (పీపీ-1, పీపీ-2)

ఫౌండేషన్ స్కూల్స్ (పీపీ-1, పీపీ-2. 1, 2)

ఫౌండేషన్ ప్లస్ స్కూల్స్ ( పీపీ-1 నుంచి 5వ వరగతి వరకూ)

ప్రీ హైస్కూల్స్ ( 3 నుంచి 7లేదా 8వ తరగతి వరకూ)

హైస్కూల్స్ (3 నుంచి 10వ తరగతి వరకూ)

హైస్కూల్ ప్లస్ (3వ తరగతి నుంచి 12వ తరగతి వరకూ) వర్గీకరించామని అధికారులు సీఎం జగన్‌కు వివరించారు. పీపీ-- 1 నుంచి 12వ తరగతి వరకూ వర్గీకరణ వల్ల సుమారుగా ఇప్పుడున్న స్కూల్స్ 44వేల నుంచి సుమారు 58వేల స్కూల్స్ అవుతాయని అధికారులు సీఎం జగన్‌కు తెలిపారు.

### తెలుగును తప్పనిసరి సబ్జెక్ట్‌గా బోధించాలి

3వ తరగతి నుంచి నిపుణులైన టీచర్ల ద్వారా విద్యాబోధన జరగాలని తెలిపారు. ప్రపంచస్థాయి పోటీకి తగినట్లుగా విద్యార్థులు తయారవుతారని చెప్పారు. ఇంగ్లిష్ మీడియంలో బోధన అందుతుందని, తెలుగును తప్పనిసరి సబ్జెక్ట్‌గా బోధించాలని సీఎం జగన్ అధికారులను ఆదేశించారు. నూతన విద్యావిధానం, నాడు-నేడు కోసం రూ.16 వేలకోట్ల ఖర్చు చేస్తున్నామని తెలిపారు.

నూతన విద్యా విధానంపై అందరిలోనూ అవగాహన తేవాలని, నూతన విద్యా విధానం ఉద్దేశాలను వివరంగా తెలియజేయాలని సీఎం జగన్ అధికారులకు సూచించారు. కలెక్టర్లు, జేసీలు, డీఈవోలు, పీడీలకు అవగాహన కల్పించాలన్నారు. అమ్మఒడి, ఇంగ్లిష్ మీడియం, నాడు-నేడు వల్ల క్షేత్రస్థాయిలో గణనీయమైన ఫలితాలు వస్తున్నాయని అధికారులు సీఎం జగన్‌కు వివరించారు. ఈ సమావేశానికి రాష్ట్ర విద్యాశాఖ మంత్రి ఆదిమూలపు సురేష్, ఉన్నతాధికారులు హాజరయ్యారు.

## కోవిడ్ మృతుల కుటుంబాలకు నష్టపరిహారంపై సంప్రదింపులు

ఆదేశాల మేరకు ఈ అంశంపై భాగస్వాములతో సంప్రదింపులు జరుపుతున్నట్లు ఆయన తెలిపారు. కోవిడ్ వైరస్‌ను ప్రపంచ ఆరోగ్య సంస్థ మహమ్మారిగా ప్రకటించిన అనంతరం స్టేట్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫండ్ (ఎస్‌డీఆర్‌ఎఫ్) కింద దీనిని జాతీయ విపత్తుగా పరిగణించి క్వారంటైన్, కంటైన్‌మెంట్, శాంపిల్ కలెక్షన్, స్క్రీనింగ్, అవసరమైన మెడికల్ ఎక్విప్‌మెంట్ కొనుగోలు కోసం ఎస్‌డీఆర్‌ఫ్ నిధుల వినియోగానికి ఆయా రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు అనుమతించినట్లు మంత్రి తెలిపారు. అలాగే వలస కార్మికుల కోసం సహాయ శిబిరాల ఏర్పాటు, వారికి ఆహార ఏర్పాట్లు, నిరాశ్రయులు, లాక్‌డౌన్ కారణంగా చిక్కుబడిపోయిన వలస కార్మికులను ఆదుకునేందుకు కూడా ఎస్‌డీఆర్‌ఎఫ్ నిధుల వినియోగానికి అనుమతించినట్లు చెప్పారు. కోవిడ్ మహమ్మారి వ్యాప్తిని అరికట్టేందుకు ఎస్‌డీఆర్‌ఎఫ్ వార్షిక బడ్జెట్‌లో 50 శాతం నిధులు వాడుకోవడానికి అనుమతించడం జరిగింది. ఎస్‌డీఆర్‌ఎఫ్ నిధులలో కేంద్ర వాటా కింద 2019-20లో రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు 10,532 కోట్లు విడుదల చేయగా 2020-21లో ఈ మొత్తాన్ని 22,262 కోట్లకు పెంచినట్లు మంత్రి వెల్లడించారు.

### *వంట గ్యాస్ ధరలో 13సార్లు సవరణ*

గడిచిన 16 నెలల వ్యవధిలో వంట గ్యాస్ ధరను 13 సార్లు సవరించినట్లు పెట్రోలియం, సహజ వాయువు శాఖ సహాయ మంత్రి రామేశ్వర్ తెలి రాజ్యసభకు తెలిపారు. మార్చి 2020 నుంచి ప్రభుత్వ ఎన్నిసార్లు వంట గ్యాస్ ధరను సవరించింది, ఎంత మొత్తం పెంచిందని వైఎస్సార్సీ సభ్యులు విజయసాయి రెడ్డి అడిగిన ప్రశ్నకు జవాబిస్తూ మంత్రి ఈ విషయం వెల్లడించారు. 2020 మార్చిలో సబ్సిడీపై సరఫరా చేసే గ్యాస్ సిలెండర్ ధర 805 రూపాయలు ఉండగా ప్రస్తుతం అది 834 రూపాయలకు చేరినట్లు చెప్పారు. దేశంలో పెట్రోలియం ఉత్పాదనల ధరలను అంతర్జాతీయ మార్కెట్ ధరలను అనుసరించి నిర్ణయించడం జరుగుతుంది. సబ్సిడీపై వినియోగదారులకు సరఫరా చేసే వంట గ్యాస్ ధరను ప్రభుత్వమే నిర్ణయిస్తుంది. సబ్సిడీ లేని వంట గ్యాస్ ధరను మాత్రం అంతర్జాతీయ ధరలకు అనుగుణంగా ఆయిల్ కంపెనీలు నిర్ణయిస్తాయని తెలిపారు. ప్రధాన మంత్రి ఉజ్వల యోజన కింద 2019-20లో 23 కోట్ల మంది లబ్ధిదారులకు గ్యాస్ రీఫిల్స్ విక్రయించగా 2020-21లో ఈ సంఖ్య 35 కోట్లకు చేరిందని మంత్రి వెల్లడించారు.

## దివీస్ యాజమాన్యం విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ




భీమునిపట్నం : 2021 -2022 విద్యా సంవత్సరంకు గాను భీమిలి మండలం కొత్త మూలకుద్దు, అన్నవరం, పెద నాగమయ్య పాలెం, చిన నా గమయ్య పాలెంఎం పి యు పి స్కూల్ విద్యా ర్ధులకు శుక్రవారం దివీస్ లేబరెటరీ యాజమాన్యం ప్రతినిదులు 65 650 విలువ గల నోట్ పుస్త కాలు 273 మంది విద్యార్ధులకు అందజేయమని 1313 నోట్ పుస్తకాలు ఆయా స్కూల్ ప్రధానోపాధ్యాయులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో దివిస్ జనరల్ మేనేజర్ వై ఎస్ కోటేశ్వర రావు మాట్లాడుతూ విద్యార్థుల అభ్యున్నతి కి దివిస్ ఎల్లప్పుడు సహాయ సహకారాలు అందిస్తుందని ప్రస్తుతం ఆన్ లైన్ క్లాస్ లు జరుగుతున్న విద్యార్థులకు నోట్ పుస్తకాలు అందిస్తున్నామని తెలిపారు. ఎంఇఓకెవి బాలమణి మాట్లాడుతూ విద్యార్థులు చదువు పై దృష్టి సాధించి ఉన్నత శిఖరాలకు ఎదగాలని కోరారు. దివి స్ సంస్థ విద్యకు అన్ని విధాల ప్రోత్సాహం అందించి నందుకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో. మూలకుద్దు సర్పంచ్ కొల్లి కోటి రెడ్డి, ప్రధానోపాధ్యాయులు మురళి దివిస్ ప్రతి నిధులు డి సురేష్ కుమార్, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## లేటరైట్ పేరుతో ఆదివాసీల సంపద దోపిడీ

పాడేరు : లేటరైట్ పేరుతో ఆదివాసీల సంపదను దోచుకునేందుకు ప్రభుత్వం కుట్రలు చేస్తోందని గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.అప్పలనర్స అన్నారు. పాడేరులోని గిరిజన సంఘం కార్యాలయంలో సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పి.లక్కు, కె.పధ్వీరాజ్‌లతో కలసి ఆయన విలేకరులతో మాట్లాడారు. జిల్లాలోని నాతవరం పంచాయతీ బమిడికలొద్ది ప్రాంతంలో లేటరైట్ ముసుగులో జరుగుతున్న మైనింగ్ ప్రదేశాన్ని, సమీప గ్రామాలను తమ సంఘం రాష్ట్ర ప్రతినిధి బృందం ఈ నెల 2న సందర్శించిందని తెలిపారు. అనంతరం అసనగిరి గ్రామంలో ప్రజలను కలిసి పలు విషయాలను చర్చించామన్నారు.

ప్రభుత్వం లేటరైట్ పేరుతో అమాయక ఆదివాసీలను ప్రలోభాలకు గురిచేసి మైనింగ్ దోపిడీ చేస్తున్న గుత్తేదారులకు వత్తాసు పలుకడం ఏమిటని ప్రశ్నించారు. మైనింగ్‌తో ఆదివాసీల మనుగడకు తీవ్ర ముప్పు వాటిల్లనుందని ఆవేదన వ్యక్తం చేశారు.

# సింహాద్రిలో జరుగుతున్న అవకతవకలుపై విచారణ చేపట్టాలి

## సిఎమ్‌డికి, హెచ్ ఆర్ డైరక్టర్‌కు వినతిపత్రం అందజేసిన బండారు



పరవాడ : పరవాడ ఎన్టీపీసీ సింహాద్రిలో జరుగుతున్న అవకతవకలు విచారణ చేపట్టాలి అని శ్రీకాకుళం ఎంపీ కింజరపు రామ్మోహన్ నాయుడు, మాజీ మంత్రివర్యులు బండారు సత్య నారాయణ మూర్తి, ఎన్టీపీసీ కార్మికుల, నిర్వాసితుల సంఘం డీల్లీలో సింహద్రి ఎన్టీపిసి సిఎమ్ డిని మరియు హెచ్ డైరక్టర్ ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బండారు మాట్లాడుతూ....

ఎన్టీపీసీ యాజమాన్యం, కాంట్రాక్టర్లు మరియు అధికార పార్టీ నాయకులు ఏకమై స్థానికులను నిర్వాసితులను ఉద్యోగం నుంచి తొలగించి ఆ ఉద్యోగాలను అమ్ముకునే ప్రయత్నం చేస్తున్నారు అని అన్నారు. ఈ విషయంపై సమగ్ర విచారణ చేపట్టి నిర్వాసితులుకు న్యాయం చేకూర్చాలి అని ఎన్టీపీసీ సిఎమ్‌డిను మరియు హెచ్ ఆర్ డైరక్టర్ ను శ్రీకాకుళం ఎంపీ కింజరాపు రామ్మోహన్ నాయుడు, మాజీ మంత్రివర్యులు బండారు సత్యనారాయణ మూర్తి కోరారు. ఈ కార్యక్రమంలో పరవాడ మాజీ ఎంపీపీ మాసవరపు అప్పల నాయుడు, విశాఖజిల్లా తెలుగు యువత అర్గనైజింగ్ కార్యదర్శి వియ్యపు చిన్నా, కలపాక మాజీ ఎంపీటీసీ సభ్యులు ఇందల కొండలరావు, నాయుడుపాలెం మాజీ ఎంపీటీసీ కూండ్రపు శ్రీరామూర్తి, పైల సింహాద్రిరావు తదితరులు పాల్గొన్నారు.

# కరోనా కష్టకాలంలో వివేకానంద సంస్థ సేవలు అమోఘం

**ఆకలి తీర్చడమే..అదృష్టంగా 100 రోజుల్లో..30,000 మంది అన్నార్తులకు.. పౌష్టికాహారం పంపిణీ**



విశాఖపట్నం : కరోనా కష్టకాలంలో ఆకలి తీర్చడమే అదృష్టంగా భావిస్తూ.. ఆకలితో అలమటించే అన్నార్తులకు.. పట్టెడన్నం పెట్టడం కోసం వివేకానంద సంస్థ సభ్యులు రాత్రి పగలు తేడా లేకుండా 100 రోజులుగా అహర్నిశలు శ్రమిస్తున్నారు. దయ గల దాతల సహకారంతో.. 100 రోజుల్లో 30 వేల మంది అన్నార్తులకు పౌష్టికాహారం అందించారు. అన్నార్తులు కరోనా బారిన పడకుండా రక్షించడం కోసం.. కోడి మాంసం, కోడిగుడ్లు, చేపలు, కూర గాయలతో కూడిన పౌష్టికాహారాన్ని అందజేస్తున్నారు. ప్రతీరోజు వస్తోన్న వందలాది మంది అన్నార్తులకు.. లేదనకుండా పౌష్టికాహారం అందజేస్తునే ఉన్నారు. దీంతోపాటు కరోనా బాధిత కుటుం బాలకు.. బియ్యం బస్తాలు, నిత్యావసర వస్తువులు, కూరగాయలు, పండ్లు, మాస్కులు, అందజేసింది. పారిశుద్ధ్య కార్మికులకు, నిరుపేద కుటుంబాలకు.. ఆనందయ్య ఆయుర్వేద ఔషధాన్ని, నిత్యావసర వస్తువులను పంపిణీ చేసింది. చిన్నారులు కరోనా బారిన పడకూడదనే.. మంచి ఆశయంతో వారికి కోడిగుడ్లు, పౌష్టికాహారాన్ని అందజేసింది. వేలాది నిరుపేద కుటుంబాల ఇంటికే తీసుకువెళ్లి.. బియ్యం, కూరగాయలు, మాస్కులు, గోధుమపిండి పంపిణీ చేసింది. నిరుపేదలు కరోనా బారిన పడకుండా రక్షించేందుకు.. సంచార వాహనాల ద్వారా విస్తృత స్థాయిలో ప్రచారం చేయడమే కాకుండా వారికి మాస్కులు కూడా అందజేసింది. మనసున్న మంచి దాతల సహకారంతోఈ సేవా కార్యక్రమాలను నిర్విరామంగా నిర్వహిస్తున్నామని సంస్థ అధ్యక్షుడు అప్పారావు తెలిపారు. అన్నార్తుల కడుపు నింపేందుకు దయ గల దాతలు ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు. కరోనా కష్ట కాలంలో వీరు చేస్తోన్న సేవలు అమోఘం అని పలువురు ప్రముఖులు కొనియాడుతున్నారు..

# డెంగ్యూ, సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన



అవగాహన కల్పిస్తున్న దృశ్యం

కొయ్యూరు : మండలంలోని చిట్టిం పాడు గ్రామంలో 104 ఎంఎం యు వైద్య సిబ్బంది సీజనల్ వ్యాధులు, డెంగ్యూ పై అవగాహన కల్పించారు. 104 వైద్యలు డా.దీరజ్ కుమార్ మాట్లాడుతూ ప్రతి ఏటా విజృంభిస్తున్న విషజ్వరాలు ప్రభల కుండా ప్రజలు అప్రమత్తంగా ఉండి తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవా లన్నారు. కరోనా వ్యాప్తి పట్ల అందరూ జాగ్రత్తలు ఉండాలని తప్పనిసరిగా మాస్కులు ధరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆంజ నేయ, పనీంద్ర, ఎఎన్ఎంలు, ఎంఎల్ హెచ్‌పి, ఆశావర్కర్లు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## 75వ స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని
## విశాఖ భారతీయ జనతా యువమోర్చా ఆధ్వర్యంలో 'యువ ప్రతిభ కాంటెస్ట్' పోటీలు




విశాఖపట్నం : ఆగస్టు 15 2021 న 75వ స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని విశాఖ భారతీయ జనతా యువమోర్చా ఆధ్వర్యంలో " యువ ప్రతిభ కాంటెస్ట్ " పేరుతో 13 సంవత్సరాల లోపు విద్యార్థులకు డ్రాయింగ్, ఫాన్సీ డ్రెస్, సింగింగ్ మరియు స్పీచ్ కాంపిటీషన్ లకు పిలుపునివ్వడం జరిగింది. 8686995533 అనే నెంబరుకు 13 సంవత్సరాల లోపు పిల్లలు వేసిన చిత్రాలు పాడిన పాటలు వేషధారణ ఫోటోలు వీడి యోలు పంపడం ద్వారా ఈ కాంటెస్ట్ లో పాల్గొనవచ్చు. వేషధారణ వేసేవారు '75వ స్వాతంత్ర దినోత్సవ శు భాకాంక్షలు - భారత్ మాతాకీ జై' అనే నినాదం చెబుతూ వీడియో పంపవలెను. మొత్తం మీద 15 మందిని ఎంపిక చేసి వారిని విజేతలుగా ప్రకటించ బడుతుంది. ఫోటోలు వీడియోలు పంపవలసిన చివరి తేదీ 13/8/2021. మరిన్ని వివరాలకు 7995979275 నంబర్ ను సంప్రదించగలరు.

## సీఎం చిత్ర పటానికి పాలాభిషేకం చేసిన
## ఏపీ గ్రామ వార్డ్ సచివాలయం ఎంప్లాయిస్ ఫెడరేషన్



విశాఖపట్నం : గ్రామ వార్డ్ సచివాలయం ఉద్యోగులకు సిబిఏఎస్ పరీక్షలు రద్దు చేసి అక్టోబర్ 2 నాటికి ప్రొబేషన్ ప్రకటన పై స్పష్టత ఇచ్చిన సిఎం జగన్ మోహన్ రెడ్డికి ఏపీ గ్రామ వార్డ్ సచివాలయం ఎంప్లాయిస్ ఫెడరేషన్ తరుపున కృతజ్ఞతలు తెలుపుకుంటూ సీఎం చిత్ర పటానికి పాలాభిషేకం చేసారుఫెడరేషన్ తరుపున స్టేట్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ పి వి కిరణ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా వున్న 1.34 లక్షల మంది జీవితాలలో వెలుగు నింపిన సి ఎం గారికి ప్రత్యేక ధన్యవాదములు తెలియచేసారుఈ కార్యక్రమం లో వైజాగ్ జిల్లా ప్రెసిడెంట్ పి జె గణేష్ కుమార్ కన్వీనర్ కె సురేష్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ ఈ పవన్ కుమార్ వెంకట్,శ్యాం, డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్ సుడివరపు రాజు, జాన్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

# పాడేరు ఘాట్ రోడ్ లో జాగ్రత్తగా వాహనాలు నడపాలి

## - ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి రోణంకి గోపాలకృష్ణ



పాడేరు : పాడేరు ఘాట్ రోడ్ లో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని జాగ్రత్తగా వాహనాలు నడపాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి రోణంకి గోపాలకృష్ణ తెలిపారు. బుధవారం స్థానిక ఆర్టీసీ డిపోలో నూతనముగా డ్రైవింగ్ శిక్షణకు వచ్చిన 16 మంది డ్రైవర్లను ఉద్దేశించి ప్రాజెక్టు అధికారి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మత్తు పానీయాలు సేవించి వాహ నాలు నడిపే రాదని, నిద్ర లేకుండా కూడా నడుపరాదని తెలిపారు.

తెల్లవారుజామున ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని ఆ సమయంలో తగు జాగ్రత్తలు తీసు కోవాలని ఆయన తెలిపారు. వాహనాలు ఓవర్టేక్ చేయు సందర్భంలో ప్రమా దాలు ఎక్కువగా జరుగుతుంటాయి కనుక ప్రతి ఒక్కరు ఓవర్టేక్ చేసినప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. అంతకుముందు ప్రాజెక్టు అధికారి డిపో ఆవరణలో మామిడి మొక్కను నాటారు. అనంతరం నూతనముగా 16 మందికి శిక్షణనిచ్చు ఆర్టీసీ బస్సును జండా ఊపి ప్రారం భించారు.

ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ రోణంకి సీతారామ నాయుడు, మార్కె టింగ్ ఎగ్జిక్యూటివ్ కెవియస్ఎన్ రాజు, డేటా ఎంట్రీ ఆపరేటర్ ఎస్ ఉషశ్రీ,, అసోసియేషన్ ప్రతినిధులు, గ్యారేజ్ సిబ్బంది మరియుట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

# నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో స్వచ్ఛత పక్షోత్సవాలు




భీమునిపట్నం : నెహ్రూ యువ కేంద్రం (ఎన్‌వైకె) ఆధ్వర్యంలో స్వచ్ఛత పక్షోత్సవాలు లో భాగంగా బుధవారం భీమిలీ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మొక్కలు నాటి, దేశనాయకులు విగ్రహ శుభ్రత మరియు భీచ్ లో స్వచ్ఛ భారత్ కార్యక్రమాలు నిర్వహించా మని భీమిలీ ఎన్‌వైకె వాలంటీర్ టీ.పైడిశంకర్ రావు తెలిపారు. ఈ కార్య క్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా జాతీయ యువ అధికారి జీ.మహేశ్వర రావు పాల్గొనీ, మాట్లాడుతూ ఎన్ వై కె నిరంతరం ప్రజల సమక్షంలో ఉంటు,యువతి యువకులు అందరిలో జాతీయ భావం నింపుతు,దేశం కోసం, సమాజం కోసం పని చేస్తూ, దేశ జాతీయ పునర్నిర్మాణం అయ్యేలా పని చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్‌వైకె సీనియర్ వాలంటీర్ టి.మధు, లీలాప్రషాద్, అచ్చన్న, పృధ్వీ, రవి, చిన్న రాజేశ్, రవి, అనిల్, గురునాయుడు తదితరులు పాల్గొన్నారు.

# న్యాయవాద వృత్తిలో సేవాభావం ఉండాలి

## కతార్ అటార్నీ జనరల్ కార్యాలయం ప్రత్యేక సలహాదారు డాక్టర్ పెమ్మరాజు శ్రీనివాసరావు




సమావేశంలో ప్రసంగిస్తున్న డాక్టర్ పి.శ్రీనివాస రావు

ఆంధ్రయూనివర్శిటీ : న్యాయవాద వృత్తిలో సేవాభావం ఉండాలని కతార్ దేశ అటార్నీ జనరల్ కార్యాలయం ప్రత్యేక సలహాదారు డాక్టర్ పెమ్మరాజు శ్రీనివాస రావు అన్నారు. బుధవారం ఏయూ న్యాయ కళాశాల నిర్వహించిన ఆచార్య ఎస్.వెంకట రామన్ స్మారకోపన్యాసంలో ఆయన అంతర్జాతీయ పరిధిలో రూల్ ఆఫ్ లా అంశంపై వర్చువల్ విధానంలో ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చట్టాలను రూపొందించడం, వీటిని ప్రజలపై అమలు చేయడం ఆధారంగా దేశాలు అనుసరించిన విధానాలను ఉదహరించారు. సామాజిక ప్రక్రియలో ఏర్పడిన ఉత్పత్తిగా చట్టం నిలుస్తుందన్నారు. ప్రజాస్వామ్యంలో రూల్ ఆఫ్ లాను ప్రోత్సహించడం ఎంతో అవసరమన్నారు. దేశాలు ఆధా రంగా చట్టాలలో వ్యత్యాసాలు ఉంటా యన్నారు. అంత ర్జాతీయ చట్టాల రూపకల్పన, అమలును వివరించారు. జాతీయ న్యాయచట్టాలకు, అంత ర్జాతీయ న్యాయచట్టాలకు ఉన్న వ్యత్యా సాలను వివరించారు. వర్సిటీ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి మాట్లా డుతూ ఆచార్య వెంకట రామన్ నేటి తరం ఆచార్యులకు, పరిశోధ కులు, విద్యార్థులకు స్ఫూర్తిగా నిలుస్తా రన్నారు. ప్లాటినం జూబ్లీని జరుపుకుంటున్న న్యాయ కళాశల నూతన లక్ష్యాలను నిర్దేశించు కుంటూ భవిష్యత్తుకు సిద్ధం కావాల్సిన అవసరం ఉందన్నారు. ఎన్ఐఆర్ఎఫ్, ఇండియా టుడే సర్వేలలో ఏయూ దేశంలోని అత్యుత్తమ 20 విశ్వ విద్యాలయాలలో ఒకటిగా స్థానం పొందిందన్నారు.

మానవ హక్కుల ఉల్లంఘనను తీవ్రంగా పరిగణించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రిజి స్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్, న్యాయ కళాశల ప్రిన్సిపాల్ ఆచార్య ఎస్.సుమిత్ర, ఆచార్య డి.సూర్య ప్రకాశ రావు, న్యాయ కళాశాల ఆచార్యులు తదితరులు పాల్గొన్నారు.

## 34వవార్డు లో నిరుపేద వైస్సార్సీపీ నాయకులకు
# నిత్యవసర సరుకులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే వాసుపల్లి

**విశాఖ దక్షిణంలో 2500మందికి కిరాణా కిట్స్ అందించటం జరిగింది. ఇంకా మిగిలిన నిరుపేద వైస్సార్సీపీ కార్యకర్తలకు త్వరలో పంపిణీ చేయడం జరుగును.**



విశాఖపట్నం: బుధవారం నాడు 34వార్డ్ పరిదిలో జీవీఎంసీ ప్రైమరీ స్కూల్ అట్చియమ్మ పేట, వైస్సార్ విగ్రహం విగ్రహం వద్ద 200 మంది నిరుపేద వైస్సార్సీపీ కుటుంబాలకు అక్షయ పాత్ర సంస్థ ద్వారా రామ్మోహన్ సహకారంతో 34వార్డ్ కార్పోరేటర్ తోట పద్మావతిలి ఆధ్వర్యంలో విశాఖ దక్షిణ నియోజకవర్గ శాసన సభ్యులు వాసుపల్లి గణేష్ కుమార్ చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది.

ఈ సందర్భంగా

ఎమ్మెల్యే మాట్లాడుతూ భారత రాజ్యాంగ ప్రదాత డా"బి.ఆర్.అంబేద్కర్ రాజ్యాంగం లో పొందుపరిచిన ఆచరనలను అమలు పరచటంలో ప్రతీ రూపాయి పేదవాడిదని, అది ఆ పేదవాడికి చేరేలా అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నారని, ప్రతీ నిరుపేదవాడి గుండెచప్పుడు తెలిసిన మహోన్నతమైన వ్యక్తి దేశంలో ఎవరైనా ఉన్నారంటే అది ఒక్క ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ని కరోనా ట్రీట్మెంట్ ఆరోగ్యశ్రీ చేర్పించిన ఘనత పేదల పెన్నిధి, బడుగు బలహీన వర్గాలకు ఆషాకిరణం, ఆశాజ్యోతి, అపద్భాం ధవుడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు వైస్ జగన్ మోహన్ రెడ్డి చెందుతుందని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ రామ్మోహన్ మాట్లాడుతూ విశాఖ పట్నం లో కరోనా భారిన పడిన పేషేంట్స్ కు సుమారుగా 7000మందికి భోజనాలు సుమారుగా 18,000 మందికి పైగా కిరాణా సామాన్లు కిట్ వంటి సేవా కార్యక్రమాలు, దేశంలో 54సిటీలలో రోజుకి సుమారుగా 2,00,000 మందికి భోజనాలు పంపిణీ చేస్తున్నామని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో 34వార్డ్ కార్పోరేటర్ తోట పద్మావతి, లాండా రమణ, లింగం శ్రీను, వాసుపల్లి నారాయణ, ముజేబు ఖాన్, 36వార్డ్ ప్రెసిడెంట్ మాసిపోగు రాజు, 30వార్డ్ ప్రెసిడెంట్ దసమంతుల మాణిక్యాల రావు, 33వార్డ్ ప్రెసిడెంట్ రంది గోపి, మాసేను, వాసుపల్లి ఫాలోవర్స్, వైస్సార్సీపీ నాయ కులు పాల్గొన్నారు.

# విజయభాను

## సంపాదకీయం

### స్కూల్ క్లస్టర్‌తో నాణ్యమైన విద్య

విద్యార్థుల చేరిక (ఎన్‌రోల్‌మెంట్) అనే సవాల్‌ను దేశంలో పాఠశాల విద్య ఎదుర్కొంటున్నది. ఈ నేపథ్యంలో పాఠశాల విద్య క్షీణదిశగా పయనిస్తున్నది. చాలా పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య, చేరిక సగానికి పడిపోయింది. ఇలా తక్కువ విద్యార్థులున్న పాఠశాలలను సాధారణంగా తక్కువ ఎన్‌రోల్‌మెంట్ ఉన్న స్కూల్స్‌గా పరిగణిస్తున్నారు. ఇవి సాధారణంగా ఏకోపాధ్యాయ పాఠశాలలై ఉంటున్నాయి. ఈ పాఠశాలల్లో ఉన్న ఉపాధ్యాయుడు అనేక బోధనేతర పనులతోపాటు, పాఠశాలలో ఉన్న తరగతులకు అన్ని సబ్జెక్టులు చెప్పాల్సి వస్తున్నది. దీనికి పరిష్కారం స్కూల్ క్లస్టర్ విధానమే అసలైన పరిష్కారం.

బోధన, బోధనేతర కార్యాచరణద్వారా విద్యార్థులు సమగ్రాభివృద్ధి సాధించేటట్లు చూడటమే విద్య అంతిమ లక్ష్యం. 1988 నుం చి విధాన పరంగా సెకండరీ స్కూల్ లెవల్ నుంచి వృత్తివిద్యకు ప్రాధాన్యమిచ్చారు. కానీ క్షేత్రస్థాయి పరిస్థితి ఏమంటే.. చాలా పాఠశాలలు కనీస సౌకర్యాల లేమి, వనరుల కొరతతో సతమతమవుతున్నాయి. ఆర్థిక వనరులే కాకుండా, మానవ వనరులు అంటే సరియైన ఉపాధ్యాయులు లేని పరిస్థితి కూడా ఉంటున్నది. ఇక చిత్రకళ, గేమ్స్-స్పోర్ట్స్, సంగీతం, క్రాఫ్ట్ లాంటి వాటి గురించి చెప్పేదేముంటుంది? వీటన్నింటికీ భౌతిక అవసరాలు ఆట వస్తువులు, గ్రంథాలయం, ప్రయోగశాల లాంటివి చాలా పాఠశాలల్లో అందుబాటులో లేవు. కొన్నిబడుల్లో ఇవి ఏదో మేర ఉన్నా.. వాటిని వినియోగంలోకి తెచ్చే విధంగా సక్రమ నిర్వహణ ఉండటం లేదు. ఇలాంటి సమస్యలన్నీ విద్యార్థుల సమగ్రాభివృద్ధికి అవరోధాలుగా ఉన్నాయి.

ఈ నేపథ్యంలోనే '2020- నూతన విద్యా విధానం' (ఎన్‌ఈపీ) సిఫారసుల్లో పాఠశాల విద్యకు సంబంధించి 'స్కూల్ కాంప్లెక్స్' లేదా 'స్కూల్ క్లస్టర్' విధానం గురించి నొక్కి చెప్పింది. ఈ విధానంలో సమీప పాఠశాలలను ఒక క్లస్టర్ లేదా గ్రూపుగా ఏర్పాటు చేస్తారు. నిజానికి ఇది కొత్తదేమీ కాదు. స్వాతంత్ర్యానికి పూర్వం బ్రిటిష్ హయాంలోనే ఈ విధానాన్ని అనుసరించారు. స్వాతంత్ర్యానంతరం 1960లో కొఠారి కమిషన్ కూడా దీన్నే సూచించింది. ఈ క్లస్టర్ విధానాన్నే 1970ల్లో ప్రపంచ వ్యాప్తంగా ఆఫ్రికా, లాటిన్ అమెరికా, ఆసియాల్లో అభివృద్ధి చెందిన, చెందుతున్న దేశాల్లో అమలు చేశారు. సమీప పాఠశాలలను కలిపి ఒక 'కోర్ స్కూల్'గా ఏర్పడటాన్నే స్కూల్ క్లస్టర్ అనొచ్చని యునెస్కో దీన్ని నిర్వచించింది. ఒకే భౌగోళిక పరిసరాల్లో ఉన్న పాఠశాలలను ఒక గ్రూప్‌గా ఏర్పాటు చేస్తారు. వాటికి అవసరమైన భౌతిక, మానవ, ఆర్థిక వనరులను వినియోగించుకునేందుకు వీలుగా క్లస్టర్‌లుగా ఏర్పాటు చేస్తారు. దీంతో అవి నిర్వహణతో పాటు, ఉపాధ్యాయులను మార్చుకోవటంతో పాటు వనరులను పంచుకొంటాయి. వనరుల లేమి పరిస్థితుల్లో ఈ విధానం ఎంతో ఉపయుక్తంగా ఉంటుంది. ఈ విధానం ఫలితంగా.. ఉపాధ్యాయులను ఒక పాఠశాల నుంచి అవసరమైన మరో పాఠశాలకు వినియోగించుకోవటం, బోధనా ఉపకరణాలు పంచుకోవటం.. ఓ క్లస్టర్‌లో ఉన్న పాఠశాలలు సమిష్టిగా చేస్తాయి. దీని ద్వారా నిర్వహణాపరమైన సమస్యలను అధిగమించటమే కాకుం డా.. బోధనా పరమైన నైపుణ్యాలను మెరుగుపర్చుకోవటం, అభివృద్ధి చేసుకోవటం జరుగుతుంది. ఈ విధంగా ఒక ప్రాంతంలోని విద్యానైపుణ్యాలకు క్లస్టర్ కేంద్రంగా ఉపకరిస్తుంది.

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల చేరిక పడిపోతున్న పరిస్థితుల్లో ప్రభుత్వాలు ఏకీకృతం చేయటం, హేతుబద్ధీ కరించటం అనే విధానాన్ని అనుసరిస్తున్నాయి. తద్వారా ప్రాథమిక స్థాయిలో పాఠశాలలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించటం ప్రధాన కర్తవ్యంగా వ్యవహరిస్తు న్నాయి. పాఠశాలవిద్య వికేంద్రీకరణ ద్వారా వనరుల సమీకరణ, నైపుణ్యాలు పంచుకోవటం, సమర్థంగా వినియోగించు కోవటం లాంటివి సుసాధ్యం అవుతాయి.

విద్యార్థుల బహుముఖ ప్రజ్ఞ, క్రమశిక్షణ, సమగ్రాభివృద్ధి గురించి నూతన విద్యావిధానం-2020 నొక్కి చెప్పింది. దాంతో పాటు విద్యార్థుల ప్రత్యేక ప్రజ్ఞను గుర్తించి అభివృద్ధి చేయటానికి ప్రాధాన్యమిచ్చింది. విద్యాబోధన విద్యార్థి కేంద్రంగా సాగే ఓ సమగ్ర కార్యాచరణగా ఉండాలని అభిలషించారు. భాషా నైపుణ్యాలతో పాటు, గణితం, పరిసరాల విజానం గురించి బోధించటానికి తగువిధంగా టీచర్లు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టారు. అలాగే విద్యాసంస్థలు ఆయా సంస్థల్లో మానసిక నిపుణులు, సంఘసేవా కార్యకర్తల సహకారంతో విద్యార్థులు సమున్నతంగా ఎదిగే విధంగా కృషిచేయాల్సి ఉన్నది.

పరిమితమైన ప్రభుత్వ వనరుల నేపథ్యంలో పాఠశాలలకు అవసరమైన వసతులు, వనరుల కల్పన అసాధ్యంగా మారింది. ఈ పరిస్థితుల్లోనే స్కూల్ క్లస్టర్ విధానం ఎంతో ఉపయుక్తంగా మారింది. దీని ద్వారా అదనపు ఆర్థిక వనరుల అవసరం లేకుండానే సమస్యలను అధిగమించవచ్చు. ఉదాహరణకు.. ఒక పాఠశాలలో ఉన్న ఉపాధ్యాయుడిని అవసరమైన పాఠశాలకు వినియోగించుకోవటం ద్వారా ఆర్థిక భారం సమస్యను పరిష్కరించుకోవచ్చు. అలాగే ఇతర ఉపాధ్యాయులను కూడా అవసరమైన చోట సద్వినియోగ పర్చుకొని విద్యార్థుల అవసరాలను తీరుస్తూ సమగ్రాభివృద్ధికి తోడ్పడవచ్చు.



విశాఖపట్నం డిసిసిబి చైర్మన్ ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమం సందర్భంగా స్థానిక డిసిసిబీ కార్యాలయంలో చింతకాయల అనిత సన్యాసిపాత్రుడు ని మర్యాదపూర్వకంగా కలుసుకొని శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేస్తున్నా వైఎస్ఆర్ సీపీ మహిళా నాయకురాలు పేడాడ రమణి కుమారి

## మోడీ దిష్టి బొమ్మ దహనం



విశాఖపట్నం : ఢిల్లీలో స్టీల్ ప్లాంట్ కార్మికులను మోడీ ప్రభుత్వం అడ్డుకొని, అనేక రకాల అవరోధాలను కల్పించడంపై విశాఖ అఖిలపక్ష కార్మిక, ప్రజా సంఘాల జెఎసి ఆధ్వర్యంలో జివిఎంసి గాంధీ విగ్రహం ఎదురుగా ఉన్న రోడ్డుపై నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బుర్రలేని మోడీ దిష్టిబొమ్మను దహనం చేశారు. అయితే ఈ కార్యక్రమాన్ని అడ్డుకోవడానికి పోలీసులు తీవ్రంగా ప్రయత్నించినప్పటికీ వారికి అవకాశం ఇవ్వకుండా ఆందోళనకారులు దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా విశాఖ కార్మిక, ప్రజా సంఘాల జెఎసి చైర్మన్ ఎం.జగ్గునాయుడు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కు అందరికీ ఉంటుందని, కాని విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణపై ఢిల్లీలో నిరసన తెలపడానికి వెళ్లిన కార్మికులను మోడీ ప్రభుత్వం పలు రకాలుగా ఇబ్బందులకు గురి చేయడం దారుణమన్నారు. ఇప్పట కైనా కేంద్ర ప్రభుత్వం తన వైఖరిని మార్చుకుని, స్టీల్‌ప్లాంట్‌ను ప్రభుత్వ రంగంలోనే కొనసాగించాలని డిమాండ్ చేశారు. నష్టాలు వస్తున్నందున స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ చేస్తున్నట్లు చెబుతున్న మోడీ ప్రభుత్వం స్టీల్ ప్లాంట్‌కు సొంత గనులు ఎందుకు ఇవ్వడం లేదని నిలదీశారు. లాభాల్లో నడుస్తున్న ఎల్‌ఐసిని ఎందుకు ప్రైవేటీకరణ చేస్తున్నారని, దేశ రక్షణలో ఎంతో కీలకమైన రక్షణ రంగాన్ని కార్పొరేటీకరణ ఎందుకు చేస్తున్నారని ప్రశ్నించారు. గతంలో ఇటువంటి నియంతృత్వ పోకడ లకు పాల్పడ్డ పాలకులకు ఏ విధంగా ప్రజలు బుద్ధి చెప్పారో, మోడీ ప్రభుత్వానికి కూడా అదే గతి పడు తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జెఎసి వైస్ చైర్మన్ పడాల రమణ, సిఐటియు నగర అధ్యక్షుడు ఆర్‌కెఎస్‌వి.కుమార్, నగర కార్యదర్శి ఎం.సుబ్బారావు, నాయకులు డి.అప్పలరాజు, కె.నర్సింగరావు, ఎఐటియుసి జిల్లా కార్యదర్శి జి.వామనమూర్తి, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సినీనటుడు మురళీ మోహన్ కుటుంబ సభ్యులపై తదుపరి చర్యలొద్దు : హైకోర్టు



అమరావతి: సినీనటుడు, జయభేరి ప్రాపర్టీస్ చైర్మన్ మురళీ మోహన్ కుటుంబ సభ్యులకు హైకోర్టులో ఊరట లభించింది. తన వద్ద స్థలం తీసుకుని మోసం చేశారని భూ యజమాని ఇచ్చిన ఫిర్యాదు మేరకు సీఐడీ అధికారులు కేసు నమోదు చేశారు. గురువారం విచారణకు హాజరు కావాలని సీఐడీ 41ఎ సెక్షన్ కింద నోటీసు ఇచ్చింది. సీఐబీ నోటీసులపై మురళీ మోహన్ కుటుంబ సభ్యులు హైకోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. పిటిషనర్ తరఫున సీనియర్ న్యాయవాది దమ్మాలపాటి శ్రీనివాస్ వాదనలు వినిపించారు. సివిల్ వివాదాన్ని క్రిమినల్ వివాదంగా మార్చడం సరికాదన్నారు. భూ యజమానితో ఒప్పందాన్ని జయభేరి ప్రాపర్టీస్ ఉల్లంఘించలేదని దమ్మాలపాటి శ్రీనివాస్ తెలిపారు. వాదనల అనంతరం ఈకేసులో అన్నిరకాల తదనంతర చర్యలు నిలిపివేయాలని హైకోర్టు ఆదేశించింది.

## కవి సమయం

### మంచి మాట

మంచి మాట మహాత్ముల లక్షణం
మంచిగా మాట్లాడు, ప్రేమతో మాట్లాడు
సహృదయంతో, ఓదార్పునిస్తూ మాట్లాడు
చల్లని వెన్నెలలా
స్వాంతన కలిగించే మందులా
గిలిగింతలు పెట్టి తొలకరి జల్లులా
ప్రేమగా, ఆనందంగా
పరులకు సంతోషానిచ్చే విధంగా
మన పలుకులు వుండాలి
పదునైన ఆయుధంతో
తుట్లు పొడిచేలా వచ్చే మాటలు
వినాశ హేతువు, విధ్వంస కారకం

...కవితా రచన
సి.ప్రతాప్

## కోవిడ్ రహిత జిల్లా గా విశాఖ

### పర్యాటక శాఖా మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు




విశాఖపట్నం : కోవిడ్ 3వ దశ నివారణకు తీసుకోవలసిన చర్యలపై అధికారులతో చర్చించిన అనంతరం మంత్రి విలేఖరులతో మాట్లాడారు. కోవిడ్ నివారణలో విశాఖ అగ్ర స్థానంలో ఉండాలన్నారు. ఇప్పటి వరకు జిల్లాలో 21 లక్షల మందికి కోవిడ్ వ్యాక్సినేషన్ టీకాలు వేసారని అన్నారు. నూరు శాతం వ్యాక్సినేషన్ సాధించాలని అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు. ఈ నెల 16వ తేది నుండి జిల్లాలో ఆర్మీ రిక్రూట్ మెంట్ జరుగుతుందని జిల్లా కలెక్టర్ చెప్పారని తగిన జాగ్రత్తలు తీసుకొని ఆర్మీ రిక్రూట్ మెంట్ ఆగకుండా రిక్రూట్ మెంట్ ప్రక్రియ పూర్తి చేయాలని సూచించామని చెప్పారు. కోవిడ్ నివారణపై ప్రజలను అప్రమత్తం చేస్తూ అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులను ఆదేశించామన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు శాసన సభ్యులు పాల్గొన్నారు.

## ఏపీలో రీసైక్లింగ్ యూనిట్‌ను ఏర్పాటు చేయనున్న రిలయన్స్

ముంబై: రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ (ఆర్‌ఐఎల్) వాటర్ బాటిళ్లకు, ఇతర ప్లాస్టిక్ వస్తువులకు వాడే పాలిథిలిన్ టెరాఫ్తలెట్ (PET) రీసైక్లింగ్ సామర్థ్యాన్ని రెట్టింపు చేస్తున్నట్లు బుధవారం (ఆగస్టు 4) రోజున ఒక ప్రకటన విడుదల చేసింది. అందులో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రీసైకిల్ పాలిస్టర్ స్టేపుల్ ఫైబర్ తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేయనుంది. ఈ తయారీ కేంద్రాన్ని శ్రీచక్ర ఎకోటెక్స్ ఇండియా, ఆర్‌ఐఎల్ కోసం ప్రత్యేకంగా రీసైకిల్ చేసిన పీఎస్‌ఎఫ్-రెక్రాన్ గ్రీన్ గోల్డ్, పెట్ ఫ్లాక్స్ వాష్-లైన్‌ను ఆంధ్రప్రదేశ్‌లో నిర్మించనుంది. అంతేకాకుండా తయారీ కేంద్రాన్ని శ్రీచక్ర ఎకోటెక్స్ ఇండియా ఆపరేట్ చేయనుందని రిలయన్స్ ఒక ప్రకటనలో తెలిపింది. రిలయన్స్ ఇండస్ట్రీస్ తన రీసైక్లింగ్ సామర్థ్యాన్ని రెండింతలకు పెంచాలని భావిస్తోంది. 5 బిలియన్ పోస్ట్-కన్స్యూమర్ పెట్ బాటిళ్లను రీసైక్లింగ్ చేయడంతో దేశవ్యాప్తంగా 90శాతం రీసైక్లింగ్ రేటును సాధిస్తుందనే ఆశాభావం వ్యక్తం చేసింది. రిలయన్స్ పెట్రో కెమికల్స్ సీవోవో విపుల్ షా మాట్లాడుతూ.. రిలయన్స్ పెట్ బాటిళ్ల రీసైక్లింగ్ విస్తరణ అనేది రిలయన్స్ కంపెనీ అధినేత ముఖేష్ అంబానీ దృష్టిలో భాగంగా ఉందన్నారు. శ్రీచక్ర ఎకోటెక్స్ ఇండియా సంస్థకు తయారీ కేంద్రాన్ని ఏర్పాటుచేయడంలో, నిర్వహించడంలో రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ తన మద్దతును తెలుపుతుందని పేర్కొన్నారు.

## మూడవ దశ కోవిడ్ నివారణకు పటిష్టచర్యలు

### పర్యాటక శాఖా మంత్రి ముత్తం శెట్టి శ్రీనివాసరావు




విశాఖపట్నం : మూడవ దశ కోవిడ్ వ్యాప్తి చెందకుండా పటిష్టమైన ముందస్తు నివారణ చర్యలు చేపట్టాలని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ముత్తం శెట్టి శ్రీనివాసరావు స్పష్టం చేసారు. కోవిడ్ రహిత జిల్లాగా విశాఖను తీర్చి దిద్దాలన్నారు. బుధవారం మధ్యాహ్నం కలెక్టర్ కార్యాలయపు సమావేశ మందిరంలో కోవిడ్ - 19 మూడవ దశ నివారణకు తీసుకోవలసిన చర్యలపై జిల్లా అధికారులు, శాసన సభ్యులతో సమావేశం నిర్వహించి, ప్రజా ప్రతినిధులు జిల్లా అధికారుల సూచనలు తీసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కోవిడ్ మొదటి దశ, రెండవ దశలో ఎదుర్కొన్న సమస్యలు పునరావృతం కాకుండా నిర్ధిష్టమైన భద్రత, నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. జిల్లా కలెక్టర్ అనుమతి లేకుండా ఉత్సవాలు, సామూహికంగా వేడుకలు నిర్వహించకూడదని పేర్కొన్నారు. నిబంధనలు అతిక్రమించి, మాస్క్ లు వినియోగించని వారిపై తగిన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. కోవిడ్ భారిన పడి కోలుకున్న వారికి వచ్చే ఆరోగ్య సమస్యలకు తగిన వైద్యం అందించాలన్నారు. కోవిడ్ బాధితులకు ఆరోగ్యశ్రీ లో నాణ్యమైన వైద్య సేవలు అందించాలన్నారు. జిల్లాలో ఎక్కడా మందుల కొరత లేకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రజా ప్రతి నిధులకు అధికారులు సహకరించి వారి సూచనలు అమలు చేయాలన్నారు. జిల్లా కలెక్టర్ డా. ఎ.మల్లిఖార్జున మాట్లాడుతూ థర్డ్ వేవ్ రాకుండా కోరుకుంటున్నానని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు థర్డ్ వేవ్ పై కఠినమైన నిర్ణయాలు తీసుకోక తప్పదన్నారు. పౌరులు మాస్క్ లేకుండా షాపింగ్ లకు వెళితే షాపు యజమానికి రూ.10వేల నుంచి రూ. 25వేల వరకు జరిమానా విధిస్తామని హెచ్చరికలు జారీ చేసారు. కోవిడ్ నిబంధనలు అతిక్రమించే షాపులు, షాపింగ్ మాల్స్ పై కఠినంగా వ్యవహరిస్తామన్నారు. పార్కులు బహిరంగ ప్రదేశాలలో నిబంధనలు పక్కాగా అమలు చేయాలని పోలీస్ అధికారులకు సూచించారు. వి ఎం ఆర్ డి ఎ, జి వి ఎం సి, పోలీస్ అధికారులు మాస్క్ లు ధరించని వారిపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జాయింట్ కలెక్టర్ పి. అరుణ్ బాబు మాట్లాడుతూ థర్డ్ వేవ్ నివారణకు జిల్లాలో 75 ఆసుపత్రులను గుర్తించామన్నారు. 3370 బెడ్స్, 582 వెంటిలేటర్లు సిద్ధం చేసామన్నారు. చిన్న పిల్లల కోసం 100 పడకలు ఏర్పాటు చేసామన్నారు. కె జి. హెచ్, విమ్స్, చెస్ట్ ఆసుపత్రిలో బెడ్స్ సిద్ధం చేసామని వివరించారు. పాడేరు శాసన సభ్యురాలు కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి మాట్లాడుతూ ఏజెన్సీలో నిబంధనలు అమలు లేవని, వారపు సంతలకు అనుమతిచ్చారని, గిరిజన ప్రాంతం లో కోవిడ్ నిబంధనలు అమలు చేయాలన్నారు. పాయకరావుపేట ఎం .ఎల్ .ఎ . గొల్లబాబురావు మాట్లాడుతూ కె.జి.హెచ్ సి ఎస్ ఆర్ బ్లాకులో సౌకర్యాలు మెరుగు పరచాలని, పారిశధ్ద్యపనులు చేయాలన్నారు. అనకాపల్లి శాసన సభ్యులు గుడివాడ అమర్ నాధ్ మాట్లాడుతూ చోడవరం, మాడుగుల ప్రజలు

అనకాపల్లి ఆసుపత్రి పై ఆధారపడతారని అనకాపల్లి ఆసుపత్రిలో పూర్తి స్థాయిలో వైద్యులను సిబ్బందిని నియమించాలన్నారు. పెందుర్తి ఎం ఎల్ ఎ అదీప్ రాజు పెందుర్తి అర్బన్ లో లక్షమంది, గ్రామీణ ప్రాంతంలో 30 వేల మంది జనాభా ఉన్నారని ఆక్సిజన్ కొరత లేకుండా చూడాలన్నారు. నెడ్ క్యాప్ చైర్మన్ కె. కె. రాజు, ఎం ఎల్ ఎ గణబాబు కోవిడ్ అనంతరం వచ్చే సమస్యలపై దృష్టి సారించాలన్నారు. చోడవరం ఎం .ఎల్ ఎ దర్మశ్రీ నోడల్ అధికారులను కొనసాగించాలని సూచించారు. సాయంత్రం 5గంటల తరువాత బీచ్ రోడ్ లో సందర్శకులను అనుమతించ కుండా చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులు సూచించారు. మేయర్ గొలగాని హరి వెంకట కుమారి మాట్లాడుతూ పీవర్ సర్వే వేగవంతం చేయాలన్నారు.

ఈ సమావేశంలో మాడుగుల ఎం ఎల్ ఎ ప్రభుత్వ విప్ బూడి ముత్యాలనాయుడు, జి.వి.ఎం.సి సృజన, ఎస్ పి బి. కృష్ణారావు , వి ఎం ఆర్ డి ఎ చైర్ పర్సన్ విజయనిర్మల, మళ్ల విజయ ప్రసాద్, ఎ ఎం సి ప్రిన్సిపాల్ డా. సుధాకర్, డి ఎం అండ్ హెచ్ ఒ డా. సూర్యనారాయణ , కె జి హెచ్ సూపరిండెంట్ డా.మైధిలి తదితరులు పాల్గొన్నారు.

## యుద్ధ ప్రాతిపదికన ఆర్ఓఎఫ్ఆర్ పట్టాల సర్వే

- దారెలా (సర్పంచ్) పాంగి పాండురంగ స్వామి



పాడేరు : ముంచింగిపుట్టు మండలం దారెల పంచాయతీ లో యుద్ధప్రాతిపదికన పెండింగ్ ఆర్ ఓ ఎఫ్ ఆర్. ఓ ఎఫ్ ఆర్ పట్టా లపై దారెల సర్పంచ్ పాంగి పాండు రంగస్వామి కుమ్మరి పుట్టు తలంబ గ్రామ ప్రజలను భూముల సర్వే జరుగుతుందని దారెల సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి ఆర్ ఓ ఎఫ్ ఆర్. ఓ ఎఫ్ ఆర్ పట్టాలు ఇవ్వాలని ఉద్దేశ్యంతో సర్వే నిర్వహిస్తున్నామని, ప్రజలందరూ సహకరించి పట్టాలు పొందాలని అన్నారు. పంచాయితీలో జిరాయితీ పట్టాదారులు.409, ఆర్ ఓ ఎఫ్ ఆర్380. ప్రస్తుతానికి ఉన్నాయని పట్టాలు లేనివారు గ్రామసచివలయం దృష్టికి తీసుకువచ్చి పట్టాలు తీసుకోవాలని సర్పంచ్ పాంగి పాండు రంగస్వామి పిలుపునిచ్చారు.

ఈ సర్వే కార్యక్రమంలో....

వీఆర్వో సదానందరావు, సర్వేయర్ కరుణ కుమారి, పార్సిల్ అధికారి రామచందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ అర్బన్ బ్యాంక్స్ అండ్ క్రెడిట్ సోసైటీస్ సమాఖ్య కార్యదర్శిగా చలసాని రాఘవేంద్రరావు



విశాఖపట్నం : ఆంధ్రప్రదేశ్ స్టేట్ కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్స్ అండ్ క్రెడిట్ సొసైటీస్ పెడరేషన్ లిమిటెడ్ కార్యదర్శిగా విశాఖపట్నం కో ఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్ ఛైర్మన్ చలసాని రాఘవేంద్రరావు ఎన్నియ్యారు. సంస్థ రెండవ ప్రత్యేక మహాసభ మరియు 6 వ వార్షికోత్సవ సమావేశం బుధవారం గుంటూరులో జరిగింది. సమావేశం అనంతరం బోర్డప్ డైరెక్టర్స్ ఎన్నిక జరిగింది. కార్యదర్శిగా చలసాని రాఘవేంద్రరావు, అధ్యక్షులుగా చిట్టూరి రవీంద్ర, ఉపాధ్యక్షులుగా షేక్ అబ్దుల్ జిలానీ లు ఎన్నికయ్యారు. సమావేశంలో ప్రసుత్తం కోఆపరేటివ్ బ్యాంకులు ఎదుర్కొంటున్న అనేక సమస్యల గురించీ చర్చించారు.

### అర్హులైన వారందరికి

## సంక్షేమ పథకాలు అందించాలి



సచివాలయాలను తనిఖీ చేస్తున్న దృశ్యం

మాకవరపాలెం : సచివాలయ సిబ్బంది వాలంటీర్లు కలిసి అర్హులైన వారందరికి సంక్షేమ పథకాలు అందించే బాధ్యత తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి సూచించారు. మాకవరపాలెం మండలం తామరం, కొండల అగ్రహారం గ్రామాల్లో పర్యటించి సచివాలయాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాలంటీర్లు సచివాలయ సిబ్బంది రాజకీయాలకు అతీతంగా పని చేయాలన్నారు.

అనర్హులకు సంక్షేమ పథకాలు అందిస్తే చర్యలు తప్పవన్నారు. ఈ క్రాఫ్ నమో దును వేగవంతం చేయాలన్నారు.

జాయింట్ కలెక్టర్ వెంట నర్సీపట్నం ఆర్డీవో అనిత, ఎంపిండిఒ అరుణశ్రీ, తహశీల్దార్ రాణీ అమ్మాజి, ఈవోపిఆర్‌డి సీతామహాలక్ష్మి ఉన్నారు.




ఆస్తి విలువ ఆధారిత పన్ను విధానాన్ని రద్దు చేయాలంటూ విశాఖలోని జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద 24 గంటల నిరాహార దీక్షకు దిగిన సీపీఎం 78వ వార్డు కార్పొరేటర్, గ్రేటర్ విశాఖ నగర కార్యదర్శి డాక్టర్ బి.గంగారావు

### డ్రైనేజీ వ్యవస్థను పరిశీలించిన

## కార్పొరేటర్ రౌతు శ్రీనువాస్



పరవాడ : 79వ వార్డు పరిధి అగనంపూడి శ్రీ శిరిడి సాయి నగర్ లో అస్తవ్యస్తంగా ఉన్న డ్రైనేజీ వ్యవస్థను బుధవారము స్థానిక 79వ వార్డు కార్పొరేటర్ రౌతు శ్రీనివాస్ పరిశీలించారు. ఇది వెంటనే యుద్ధ ప్రాతిపదికన చేయాల్సిన పని అని దీనిని మున్సిపల్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్తానని దీని వలన ఇబ్బందులు పడు తున్న వారికి ఆయన భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అపా ర్ట్మెంట్ ప్రతినిధులు మరియు స్థానిక నాయకులు కాలనీవాసులు పాల్గొన్నారు.

## అప్పన్న హుండీ లెక్కింపు 1 కోటి 3 లక్షల 35 వేల ఆదాయం



సింహాచలం : శ్రీ వరాహలక్ష్మీనరసింహస్వామి వారి ఆలయంలో హుండీ ల లెక్కింపు కార్యక్రమం బుధవారం నాడు ఆలయ ఈ ఓవిఎం వి.సూర్యకళ ఆధ్వర్యంలో చేపట్టారు భక్తులు స్వామికి16 రోజులకు గాను నగదు రూపంలో 1కోటి 3లక్షల 35వేల 857రూపాయలు సమర్పించ గా బంగారం 0.091.500 గ్రాములు వెండి 8కేజీ ల 500గ్రాములు సమర్పించారు ఈ హుండీ లెక్కింపు కార్యక్రమంలో ఆలయ అధికారులు స్వచ్ఛంద సేవ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## తల్లి బిడ్డ ఎక్స్ ప్రెస్ సర్వీసులను పునరుద్ధరించాలి

### పి.మణి డిమాండ్




విశాఖపట్నం : తల్లి బిడ్డ ఎక్స్ ప్రెస్ (102) సర్వీసులను తక్షణం పునరుద్ధరించాలని, తల్లి బిడ్డ ఎక్స్ ప్రెస్ (102) ఎంప్లాయిస్ యూనియన్(సిఐటియు) గౌరవ అధ్యక్షురాలు పి మణి డిమాండ్ చేశారు. బుధవారం జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ తల్లి బిడ్డ ఎక్స్ ప్రెస్(102) సర్వీసులో పనిచేస్తున్న 33 మంది డ్రైవర్లు (పైలెట్లను)ఇప్పుడు జివికె యాజమాన్యం తొలగించిందన్నారు. 102 సర్వీస్‌ను ఏకపక్షంగా ఆపేసిందన్నారు. ఇందువల్ల ఇందులో పనిచేస్తున్న ఉద్యోగులకు, బాలింతలకు, నవజాతి శిశువులకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. ఏజెన్సీ, గ్రామీణ ప్రాంత మహిళలకు ఎంతో ఉపయోగకరమైన 102 సర్వీసును తక్షణం పునరుద్ధరించి ఇందులో పనిచేస్తున్న పైలెట్లు అందరికీ ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. జివికె యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలన్నారు ఇందులో పనిచేస్తున్న సిబ్బందికి బకాయి ఉన్న నాలుగు నెలల జీతాలు చెల్లించాలన్నారు.వీరి వేతనం రూ. 7,193 మాత్రమేనని, వీరికి కనీస వేతనాలు చెల్లించాలన్నారు. వీరి తొలిగింపు గురించి సరైన సమాచారం జివికె సంస్థ ఇవ్వకుండా, వీరందరినీ నడిరోడ్డున పడేసిందని ఆరోపించారు.

ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షుడు ఎన్ దేవిప్రసాద్, కార్యదర్శి జి.చంద్రశేఖర్, కృష్ణ, శ్రీనివాస రావు, మనోహర్ కుమార్, రాజు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పాత్రికేయడు ఎస్‌విఆర్.మూర్తి కొండంత అండగా నిలిచిన నేను సైతం




పాత్రికేయుడితో మాట్లాడుతున్న శివప్రసాద్

కొయ్యూరు : ఆంధ్రజ్యోతి పాత్రికేయుడు ఎస్‌విఆర్.మూర్తి కష్టంలో తోడుగా, నీడగా, కొండంత అండగా నేను సైతం చారిటబుల్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు శివప్రసాద్ నిలిచారు. గత కొన్ని రోజులుగా సేవాదృక్పధానికే వన్నెతేస్తు ఆపదలో నున్న వారికి అభయంవాన్నమందినత్తతూ ఆపద్బాంధవుడై అన్ని వేళలా ప్రజలక్షేమానికే పాటుపడుతూ విశాఖపట్నంలోని ఎన్ఆర్ఐ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న కొయ్యూరు మండలం ఆంధ్ర జ్యోతి పాత్రికేయ మిత్రుడు మూర్తిని ఆసుపత్రికి వెళ్లి పరామర్శించి, డాక్టర్లతో మాట్లాడి మూర్తి ఆరోగ్య స్థితిపై వివరాలు తెలుసుకొని, వారి కుటుంబానికి భరోసా కల్పించి, అండగా నేనున్నాను అంటూ 10 వేల రూపాయలు అందించి పాత్రికేయుల పట్ల తనకున్న సేవ దృక్పధాన్ని చాటుకున్నారు. ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం 10 వేల రూపాయలు వారి కుటుంబ సభ్యులకు అందించారు. ఈ సందర్భంగా శివప్రసాద్ మాట్లాడుతూ కరోనా మహమ్మారి విజృంభిస్తున్న వేళ ప్రాణాలు సైతం పణంగా పెట్టి సేవలందిస్తున్న ఫ్రంట్ లైన్ వారియర్స్ అయినా మీడియా ప్రతినిధులను కరోనా సమయంలో కూడా మన ఫౌండేషన్ నుండి ఆదుకోవడం జరిగిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. రాబోయే రోజుల్లో కూడా సేవా కార్య క్రమాలు కొనసాగుతాయన్నారు. ఈ మేరకు వారి కుటుంబ సభ్యులు అరకు ఎంపి గొడ్డేటి మాధవి, శివ ప్రసాద్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ్‌మూర్తి, వైసిపి జోనల్ కోఆర్డినేటర్ బురల్లి హరిలాల్ కనియ, హరనాథ్, అనిల్, ఖాగేష్ పాల్గొన్నారు.

## సత్యదేవుని జయంతి పురష్కరించుకుని పట్టు వస్త్రములు సమర్పణ

- పట్టు వస్త్రములు సమర్పించిన కళామందిర్ అధినేత రాజేష్





అన్నవరం : తూర్పుగోదావరి జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామివారి జయంతి ఉత్సవాలు ఈ నెల 10వ తేదీన జరుగుతున్నందున శ్రీ స్వామి, అమ్మవార్లకు, క్షేత్ర పాలకులైన శ్రీ సీతారాముల వార్కి,సత్యదేవుని సన్నిధిలో ఉన్న ఉపాలయములలో ఉన్న అమ్మ వార్లకు కళామందిర్ అధినేత రాజేష్ సుమారు రూ.1,25,000/- విలువగల పట్టు వస్త్రములను బుధవారం దేవస్థానం అధికారులకు సమర్పించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఏఈవో దామెర కృష్ణారావు, ఆలయ సూపరింటెండెంట్ బలువు సత్య శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ముమ్మరంగా ఈ క్రాప్ నమోదు



గొలుగొండ : గొలుగొండ మండల పరిధిలోని రైతులందరూ ఈ క్రాప్ నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి మధుసూధనరావు తెలిపారు. ప్రతి రైతు భరోసా కేంద్రాలు వద్ద గ్రామ వ్యవసాయ సహాయకులు, గ్రామ ఉద్యాన సహాయకులు వద్ద ఈ పంట నమోదు కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. కావున రైతులు అందరూ వారిని సంప్రదించి లేదా రైతు భరోసా కేంద్రాల వద్దకు వెళ్లి రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు.రావణాపల్లి గ్రామంలో రైతులకు పలు సూచనలు తెలియ జేసి పంటలకు ఈ క్రాప్ నమోదు చేయడం జరిగింది.

## తల్లిపాలతో శిశువు రోగ నిరోధక వ్యవస్థ నిర్మాణం




విశాఖపట్నం : తల్లిపాల వారోత్సవాల సందర్భంగా బుధవారం స్థానిక ప్రభుత్వ ఘోషా ఆస్పత్రి ఆవరణలో విశాఖ ప్రసూతి మరియు గైనకాలజికల్ సొసైటీ, భారత ప్రజా సంబంధాల సృఘం విశాఖ శాఖ సంయుక్తంగా అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించాం. ఈ సందర్భంగా విశాఖ ప్రసూతి మరియు గైనకాలజికల్ సొసైటీ అధ్యక్షురాలు డాక్టర్ టి పద్మావతి మాట్లాడుతూ తల్లిపాలు శిశువులలో ఆరోగ్యం మరియు పెరుగుదలకు అవసరమయ్యే సహజ సిద్ధమైన ఆహారం అని అన్నారు. బిడ్డ పుట్టిన మొదటి 6 నెలల్లో తల్లిపాలు పిల్లలకు ఇవ్వడం ఆవశ్యకమని పేర్కొన్నారు.తల్లి పాలు శిశువుల ఆకలిని తీర్చడానికి తల్లి నుంచి బిడ్డకు అవసరమైన అన్ని పోషకాలను అందించడానికి సహయ పడతాయన్నారు.ప్రతి 10 మందిలో 10 శాతం మంది పిల్లలు తల్లిపాలనే ఇష్టపడతారనేది తమ అధ్యయనంలో వెల్లడైందన్నారు. ప్రభుత్వ విక్టోరియా హాస్పిటల్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ డి. హేమలత మాట్లాడుతూ, "తల్లిపాలు పట్టేటపుడు తల్లి, బిడ్డల శరీర స్పర్శ శిశువు యొక్క శరీర ఉష్ణోగ్రతను నియంత్రిస్తుందన్నారు. తల్లి దేహం నుండి మంచి బ్యాక్టీరియా శిశువును చేరి వారిని అంటు వ్యాధుల నుండి రక్షిస్తుందని మరియు వారి రోగనిరోధక వ్యవస్థలను నిర్మించడంలో సహాయపడుతుంది పేర్కొన్నారు. విశాఖ ప్రసూతి మరియు గైనకాలజికల్ సొసైటీ ఇన్‌ఛార్జ్ పబ్లిక్ అవేర్‌నెస్ కమిటీ శిక్షకురాలు డాక్టర్ లీలా దిగుమర్తి మాట్లాడుతూ కోవిడ్ మహమ్మారి సమయంలో కూడా తల్లిపాలను ఎక్కువగా సిఫార్సు చేస్తున్నారని చెప్పారు. తల్లి పాల ద్వారా కరోనా వైరస్ బిడ్డకుసంక్రమించదు, అయితే తల్లికి వ్యాధి సోకినట్లయితే, నాసికా బిందువులు మరియు స్పర్శల ద్వారా వ్యాప్తి చెందకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. శిశువును తాకడానికి ముందు మరియు తర్వాత చేతులు కడుక్కోవడం, సరైన ముసుగు ధరించడం మరియు శిశువు ముందు తుమ్ములు లేకుండా ఉండటం, ఉపరితలాలను శుభ్రపరచడం మరియు క్రిమిసంహారక చేయడం వంటివి కోవిడ్ పాజిటివ్ తల్లి బిడ్డకు పాలిచ్చే సమయంలో తీసుకోవాల్సిన ముఖ్యమైన జాగ్రత్తలని తెలిపారు.విశాఖ ప్రసూతి మరియు గైనకాలజికల్ సొసైటీ సలహదారు డాక్టర్ పి శైలజ, ప్రభుత్వ విక్టోరియా ఆసుపత్రి డాక్టర్ జి సామిని తదితరులు పాల్గొని ప్రసంగించారు.భారత ప్రజా సంబంధాల సంఘం విశాఖపట్నం శాఖ ఛైర్మన్ పిఎల్‌కె మూర్తి, కార్యదర్శి బివి విజయ్ ప్రసాద్ మరియు టి దివాకర్‌తో సహా కోర్ కమిటీ సభ్యులు కార్యక్రమంలో పాల్గొని పోత పాలకంటే తల్లిపాలు బిడ్డకు మేలు చేస్తాయని, రోగనిరోధక శక్తిని పెంచుతాయని తెలిపారు. ఈ సంధ్బంగా పిఆర్ఎస్ఐ రూపొందించిన తల్లిపాల అవగాహన పోస్టర్‌ను విడుదల చేశారు.

# వైయస్సార్ బీమా సొమ్ము చెల్లించాలి

### - భీమా మిత్రలకు ఉద్యోగ భద్రత కల్పించాలి
### - సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆర్.శంకర రావు వెల్లడి






పాడేరు : వైయస్సార్ బీమా మిత్ర యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో బుధవారం భీమా మిత్రలు, వైస్సార్ భీమా నామినిలుతో పాడేరు ఐటిడిఎ నుండి సబ్ కలెక్టరు కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి పాడేరు సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా చేసిన.అనంతర సబ్ కలెక్టర్ గారికి వినతి పత్రం ఇచ్చారు.. వైయస్సార్ భీమా పథకం గత సంవత్సర కాలం నుండి నిధులు విడుదల చేయకపోవడం వలన 1500 మంది లబ్దిదారులు భీమా సొమ్ము అందక వారి కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులు పడుతున్నరని వైయస్సార్ ప్రభుత్వం అందర్ని ఆదుకుంటమని చెప్పి ఇప్పుడు కుటుంబ యజమాని చనిపోయిన వారి కుటుంబాన్ని ఆదుకోవాల్సింది పోయి భీమా సొమ్ము సంవత్సరాల తరబడి పెండింగ్ పెడుతున్నారని గత 12 సంవత్సరాలుగా భీమా మిత్రలు ప్రజలకు సేవలు అందిస్తున్నారని ఎటువంటి జీతం లేకుండా కమిషన్ ప్రాతిపదికన పనిచేస్తున్న వీరికి వైయస్ జగన్ మోహన్ రెడ్డి అధికారంలో రాగానే మూడు వేల వేతనం,ఉద్యోగ భద్రత కల్పిస్తానని చెప్పి ఇప్పుడు అందర్ని రోడ్డున పడేశారని గత ఏడు నెలలుగా జీతాలు చెల్లించడం లేదని ఇప్పటికైన ప్రభుత్వం స్పందించి తక్షణమే సమస్యలు పరిష్కారించాలని అలా చేయకపోతే పోరాటాన్ని తీవ్రతరం చేస్తామని సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆర్.శంకర్రావు అన్నారు.ఈ కార్యక్రమంలో బీమా మిత్ర యూనియన్ డివిజన్ ప్రధాన కార్యదర్శి నాగేశ్వరరావు, ప్రసాద్, రాజబాబు, గౌతమి, సోంబాబు, శాంతి తదితరుల పాల్గొన్నారు.

### దిశ యాప్, దత్తత చట్టాలపై

# గ్రామ స్థాయి నుండి అవగాహన కల్పిద్దాం

### - సీఆర్పీఎఫ్ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ గొండు సీతారాం



విజయనగరం : దిశ యాప్, అధికారిక దత్తత చట్టాలపై గ్రామ స్థాయి నుండే అవగాహన కల్పించేందుకు చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం (సీఆర్పీఎఫ్) రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ గొండు సీతారాం అన్నారు. సీఆర్పీఎఫ్ విజయనగరం కన్వీనర్ డాక్టర్ ఎస్ అచ్చిరెడ్డి నేతృత్వంలో దిశ యాప్ అధికారిక దత్తత చట్టాలపై రూపొందించిన అవగాహన గోడ పత్రికలు ఆవిష్కరణ కార్యక్రమం ధర్మపురి జంక్షన్లో బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఫోరం రాష్ట్ర కన్వీనర్ సీతారాం మాట్లాడుతూ దిశ యాప్,దత్తత స్వీకరణ నియమ నిబంధనల పై రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ స్థాయి నుండే అవగాహన కార్యక్రమాలు, ఇతర ప్రచార కార్యక్రమాలు చేపట్టేందుకు ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నామని అన్నారు,దిశ యాప్,దత్తత చట్టాలపై ప్రచారంపై ప్రభుత్వానికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. సీఆర్పీఎఫ్ విజయనగరం జిల్లా కన్వీనర్ డాక్టర్ ఎస్.అచ్చిరెడ్డి మాట్లాడుతూ దిశ యాప్ పై దత్తత నిబంధనలుపై నిర్విరామ కార్యక్రమంలో భాగంగా ముందుగా వార్డ్,గ్రామ వాలంటీర్లు, సచివాలయాల సిబ్బంది నుండే ప్రారంభించి మొత్తం యావత్ సమాజంలోని లక్షలాది మంది మహిళలు,విద్యార్థినులకు పూర్తి సమాచారం అందించే ప్రయత్నం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫోరం విశాఖ రూరల్ జిల్లా కన్వీనర్ బాకా లవకుశ,ఫోరం విజయనగరం సలహాదారు ఎం.సుభద్రా దేవి,మహిళా కన్వీనర్ టి.దీప్తి, లీగల్ సెల్ కన్వీనర్ కే.శ్రీనివాస్, సింహాద్రి స్వామి,బి.వినోద్,ఎం.తిరుపతి రావు,మమ్ముల తిరుపతి రావు, కంది గౌరీ శంకర్,చంద్రిక తదితర ఫోరం ప్రతినిధులు, జిల్లాలోని మండలాల కన్వీనర్లు,కో.కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు.

## జోనల్ కార్యాలయాలకు బాధ్యతలు పెంచాలి

### టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు

భీమునిపట్నం : జివిఎంసి భీమిలి జోన్ పరిధిలో ఉన్న జోనల్ కార్యాలయాల్లో ఏ పనులు జరగక ప్రతీ పనికి విశాఖపట్నం జివిఎంసి కార్యాలయంకి వెళ్లాల్సి రావడంలో సామాన్య ప్రజానీకం అనేక ఇబ్బందులకు గురవుతున్నారని టిడిపి రాష్ట్ర కార్యదర్శి, భీమిలి డివిజన్ అధ్యక్షులు గంటా నూకరాజు ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక టీడీపీ కార్యాలయలో గంటా నూకరాజు మాట్లాడుతూ జోనల్ కమీషనర్లకు పూర్తిస్థాయి బాధ్యతలు అప్పగించక పోవడం వలన ప్రజలు నానా అగచాట్లు పడుతున్నారని అన్నారు. జోనల్ కార్యాలయాల్లో అన్ని సెక్షన్స్ అధికారులు ఉన్నప్పటికీ ప్రతీ చిన్న పనికి విశాఖపట్నం కార్యాలయాలకు వెళ్లాలని, ఇక్కడ చేసేదేమీ లేదని అధికారులు చెప్పడంతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని గంటా నూకరాజు అన్నారు. ఇంటికి ప్లాన్ అప్రూవల్ కావాలనుకున్న,,అబ్ స్ట్రాక్ట్ కావాలనుకున్న, చిన్న చిన్న ఎమెర్జెన్సీ పనులు చేయాలనుకున్న ప్రతీ దానికి విశాఖపట్నం వెళ్లి అనుమతులు తెచ్చుకోవలసిన అవసరం వచ్చిందని గంటా నూకరాజు వాపోయారు. సామాన్యులు ప్రతీ సందర్భంలోనూ విశాఖపట్నం వెళ్లి రావడం కుదరదని, ఖర్చు, సమయం కూడా వృధా అవుతుందని అన్నారు. అందువలన విశాఖపట్నం జిల్లాలో ఉన్న ప్రతీ జోనల్ కార్యాలయాల్లో కొన్ని పనులు జరిగేవిధంగా భాద్యతలు ఇవ్వాలని గంటా నూకరాజు కోరారు. ఈ విషయంలో జిల్లామంత్రివర్యులు అవంతి శ్రీనివాస రావు, కలెక్టర్ మరియు జివిఎంసి కమీషనర్ కలుగజేసుకొని జోనల్ కార్యా లయాలకు సామాన్యుల కష్టాలను, సమస్యలను నెరవేర్చే విధంగా భాద్యతలను అప్పగించుటకు తగు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. దీనిద్వారా సామాన్యులకు ప్రతీ పనికోసం విశాఖ పట్నం కార్యాలయానికి వెళ్ళవలసిన అవసరం లేకుండా ఉంటుందని అన్నారు.

### ఉద్యమం ద్వారా

# మోడీ ప్రభుత్వానికి మహిళల సత్తా చుపించాలి




విశాఖపట్నం : స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ వ్యతిరేక ఉద్యమంలో విశాఖ మహిళలు పెద్ద ఎత్తున పాల్గొనడం ద్వారా మోడీ ప్రభుత్వానికి మహిళల సత్తా చూపించాలని ఐద్వా నగర కార్యదర్శి జి. ప్రియాంక పిలుపునిచ్చారు. విశాఖ స్టీల్‌ప్లాంట్, ప్రభుత్వ రంగసంస్థల పరిరక్షణ కోసం జిల్లా కార్మిక, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో జివియంసి వద్ద నిలే నిరాహార దీక్షలు నేటికి 125వ రోజుకు చేరుకున్నాయి. నేటి దీక్షల్లో మల్కాపురం జోన్ 63వ వార్డు క్రాంతినగర్ ఐద్వా సభ్యులు పాల్గొన్నారు. దీక్షలను ప్రారంభించిన ప్రియాంక మాట్లాడుతూ విశాఖపట్నం స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ వ్యతిరేకంగా గత 7నెలలుగా కార్మికులు, ఉద్యోగులు పెద్ద ఎత్తున ఉద్యమిస్తున్న మోడీ ప్రభుత్వం ప్రైవేటీకరణ ప్రక్రియను ఆపకపోవడం దుర్మార్గ మన్నారు. సమాజంలో సగం మందిగా ఉన్న మహిళలు ఈ ఉద్యమంలో పెద్ద ఎత్తున భాగస్వామ్యం కావలసిన సమయం ఆసన్నమైందన్నారు. ప్రైవేటీకరణ వలన ఉద్యోగాల్లో మహిళా రిజర్వేషన్లు కోల్పోతామన్నారు. వంటగ్యాస్, పెట్రోల్, డీజిల్, నిత్యావసర వస్తువుల ధరలను ప్రభుత్వాలు ఇష్టారాజ్యంగా పెంచాయని, ప్రైవేటీకరణవలన ఈ భారాలు మరింత పెద్దఎత్తున పెరిగి కుటుంబ జీవనం అస్త వ్యస్తమౌతుందన్నారు. స్టీల్‌ప్లాంట్‌తో పాటు రక్షణరంగం, పోర్టులు, రైల్వే, ఎల్.ఐ.సి, ఇన్యూరెన్స్, బిఎస్ఎన్ఎల్ తదితర ప్రభుత్వరంగ సంస్థలన్నింటీని కేంద్ర బిజెపి ప్రభుత్వం ప్రైవేటుకు అమ్ముతోందని దీనివలన ఉన్న ఉద్యోగాలు పోవడంతో పాటు భవిష్యత్‌లో యువతకు ఉపాధి అవకాశాలు క్షీణించి వీరి జీవితాలు అంథకారమవుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ స్థితిలో ప్రభుత్వరంగ సంస్థలు కాపాడుకోవడం, స్టీల్‌ప్లాంట్ అమ్మకాన్ని అపడం ప్రతి ఒక్కరి బాధ్యతని అన్నారు. ఈ రోజు దీక్షలో పాల్గొన్న మహిళలను అభినందిస్తూ ఈ దీక్షలు దేశభక్తి యుతమైనవని విశాఖ మహిళలంతా ఉద్యమంలో పాల్గొని మోడీ ప్రభుత్వానికి మహిళలు సత్తా చూపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మల్కాపురం జోన్ ఐద్వా అద్యక్ష కార్యదర్శులు జి. మమత, ఆర్.విమల, ఐద్వా క్రాంతినగర్ కమిటీ నాయకులు కె. కుమారి, వై.కళ్యాణి, ఎస్.రాధ, ఎం.జయలక్ష్మి, ఎన్. ఆదిలక్ష్మి, డి.గీత, పి.దొడ్డమ్మ, జి.రమ తదితరులు పాల్గొన్నారు.

## ప్రోటోకాల్ పాటించని అధికారులపై

### తగు చర్యలు తీసుకోవాలి

### - తాణాం నూతన సర్పంచ్ కన్నూరుదేవి



పరవాడ : పరవాడ మండలము తాణాం గ్రామంలోని బుధవారము తాణాం నూతన సర్పంచ్ కన్నూరుదేవి అద్యక్షతన జరిగిన పాలకవర్గ సమావేశంలో జాతీయ గ్రామీణఉపాథిహమీ పథకం అమలుకాని విషయంపై చర్చించారు. సదరు విషయాన్ని రెండోతేది సోమవారము జరిగిన స్పందన కార్యక్రమంలో కలెక్టర్ కు ఫిర్యాదు చేశామన్నారు. గడిచిన మంగళవారము గ్రామంలో ఎటువంటి దండోరా వేయకుండా గ్రామ పంచాయితీకి ఎటువంటి సమాచారము ఇవ్వకుండా ఎమ్‌జిఎన్‌అర్‌జియస్ పరవాడ మండలానికి సంబందించిన అదికార్లు స్దానిక అధికారపార్టి నాయకులుతో పనులు ప్రారంభించారన్నారు. ప్రజలుచేత ఎన్నికోబడిన ప్రజా ప్రతినిథులుకు పక్కన పెట్టి ప్రోటోకాల్ పాటించుకుండా గ్రామపంచాయితీ వ్యవస్దను నిర్వీయం చేస్తున్న అదికార్లపై చర్యలు తీసుకోవాలిఅని గత పిబ్రవరి నెలవరుకు పనిచేసిన సుమారు 25రోజులు వరకు చేసిన వేతన బకాయిలును చెల్లించాలి అని గతంలో 300మంది కూలీలు పనిచేయుగా అదికార లెక్కల్లో మాత్రం 435మందికూలీలు పనిచేసినట్లు రికార్డులో చూపించిన అవినీతి అదికార్లపై కఠినచర్యలు తీసుకోవాలిఅని కలెక్టర్ కు పిర్యాదుచేయుటం కోసము తీర్మానం చేసాముఅన్నారు.

ఇప్పటికైనా జిల్లా స్దాయి అదికార్లు స్పందించి ప్రోటోకాల్ పాటించనీ మండలస్దాయి అధికారులు తీరుపై చర్యలు తీసుకోవాలి అని ఈ సందర్భంగా తాణాం సర్పంచ్ కన్నూరుదేవి కోరారు.

స్పందన లేని యెడల స్దానిక ఎంపిడిఒ కార్యాలయం ఎదుటదర్నా చేస్తామని తెలిపారు.

# ఖరీఫ్ కు రైవాడ నీరు విడుదల

- సాగునీటిని సద్వినియోగం చేసుకోవాలి - ప్రభుత్వ విప్ బూడి ముత్యాలనాయుడు - కుడి, ఎడమ కాలువులకు 150 క్యూసెక్కులు నీరు సరఫరా





రైవాడ ఎడమ కాలువ ఇంటెక్ ఛాంబర్ వద్ద పూజలు చేస్తున్న దృశ్యం - సాగునీటిని విడుదల చేస్తున్న ప్రభుత్వ విప్ బూడి ముత్యాలనాయుడు తదితరులు

దేవరాపల్లి : మండలంలోని రైవాడ జలాశయం నుంచి ఆయకట్టు భూములకు సాగునీటిని బుధవారం ఉదయం ప్రభుత్వ విప్ బూడి ముత్యాలనాయుడు విడుదల చేశారు. కుడి కాలువకి 50 క్యూసెక్కులు, ఎడమ కాలువకు 100 క్యూసెక్కులు నీటిని విడుదల చేశామని ఇరిగేషన్ అధికారులు తెలిపారు. జలాశయం పరిధిలోని ఉన్న సుమారు 15,344 ఎకరాలకు ఖరీఫ్ సాగు నీరు అందుతుందని చివరి ఆయకట్టు వరకు రైతులు ఈ నీటిని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే బూడి కోరారు.

అధికార్లు, వైసీపీ నాయకులు సమక్షంలో రైతులు కోరిక మేరకు సాగునీటిని జలాశయం నుంచి విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో జలాశయం డిఈఈ డి. మాధవి, ఏఈ లు గణపతి, కార్తీక్, సత్యం నాయుడు, మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు , మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బూరె బాబురావు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అవుగడ్డ రామమూర్తి నాయుడు రాష్ట్ర వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ వరదపురెడ్డి సింహాచలం నాయుడు, రైవాడ జలాశయం మాజీ చైర్మన్ బొడ్డు తాతయ్యబాబు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వరధపురెడ్డి లలితా నాయుడు, అవుగడ్డ కోటిపల్లి నాయుడు ,రైవాడ సర్పంచ్ చల్లా లక్ష్మి నాయుడు, రైవాడ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉగ్రోకుల అప్పారావు, చల్లా తాతయ్యలు, కే. ఎస్. అప్పల నాయుడు, దేవరాపల్లి, కే కోటపాడు మండల గ్రామాల సర్పంచులు, ఎంపిటిసి అభ్యర్థులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించాలని

### జిల్లా కలెక్టర్ మల్లికార్జున ను మర్యాద పూర్వకంగా కలిసిన చైర్‌పర్సన్



విశాఖపట్నం జిల్లా (నర్సీపట్నం). : మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించాలని నర్సీపట్నం మున్సిపల్ చైర్పర్సన్ గుడబండి ఆదిలక్ష్మి జిల్లా కలెక్టర్ మల్లికార్జున ను మర్యాదపూర్వకంగా కలిసి పలు సమస్యలపై చర్చించినట్లు ఒక ప్రకటనలో తెలిపారు.

## ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన కులాల సంక్షేమ సేవా సంఘం జనరల్ బాడీ మీటింగ్



విశాఖపట్నం : ఆంధ్ర ప్రదేశ్ వెనుకబడిన కులాల సంక్షేమ సేవా సంఘం జనరల్ బాడీ మీటింగ్ బుధవారం సంఘం అధ్యక్షులు కొణతాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.

ఈ సమావేశంలో...

ఈనెల 12వ తేదీన సమావేశం నిర్వహించాలని...

అందులో సంఘానికి సంబంధించి వివిధ జిల్లాల కమిటీలను అలాగే విశాఖ జిల్లా సంబంధించి నియో జకవర్గ కన్వీనర్లను నియమిత పత్రా లను అందజేయడం ప్రముఖులకు సన్మాన కార్య క్రమం నిర్వహించడం అలాగే సర్వసభ్య సమావేశాలు ఇప్పుడు నిర్వహించాలని విషయం మీద సభ్యత్వాలు విషయాలమీద సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో సంఘం సభ్యులు వెంకటేశ్వరరావు కోట రమేష్ కంది పిల్లి నర్సింగ్రావు కొయ్య రామకృష్ణ భక్తులు త్రినాద్ ఆచారి బి రమేష్ ఏ రమణ రాందేవ్ మురళి ఇ రాజు కాత్యాయిని తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వాగ్గేయకారుడు, ప్రజా కవి వంగపండు ప్రసాదరావు వర్ధంతి సభ







ప్రజా కవి వంగపండు ప్రసాదరావు ప్రధమ వర్ధంతి సందర్భంగా ప్రభుత్వ పరంగా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన మంత్రి ముత్తం శెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ, వంగపండు ప్రసాదరావు బడుగుల జీవితాలు, వారి కష్టాలు, ఇబ్బందులను వారి పాటలు పధ్యాలు ద్వారా వెలుగులోకి తీసుకు రావడానికి కృషి చేసారన్నారు. వారిని గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం వారి పేరిట జానపద పురస్కారాన్ని ఒక జానపద కళాకారుడికి ప్రదానం గావించాలని నిర్ణయించిందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధికార భాష సంఘం చైర్మన్ యార్లగడ్డలక్ష్మీ ప్రసాద్ మాట్లాడుతూ వంగపండు ప్రసాదరావు వర్ధంతి సభను శోభాయమానంగా నిర్వహిస్తున్నందుకు అభినందనలు తెలియజేసారు. ప్రముఖ జానపద గాయకుడు ఆర్.నారాయణ మూర్తి మాట్లాడుతూ, విప్లవ కవిని గుర్తించి ప్రభుత్వ లాంచనాలతో అంత్యక్రియలు నిర్వహించినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ ముఖ్యమంత్రికి సెల్యూట్ చేసారు. విమలక్క మాట్లాడుతూ ప్రజా కవి వంగపండు జీవితాన్ని కొనియాడారు . వంగపండు ప్రసాదరావు "నా మాట- నాపాట" ప్రజలకు అంకితం అనే వారన్నారు.

ప్రముఖ జానపద గాయకుడు గద్దర్ మాట్లాడుతూ ఈ రోజును "త్యాగాల పాటల ప్రజల దినం" గా అభివర్ణించారు. నేను పాడిన పాటలన్నీ వంగపండు వ్రాసినవే అన్నారు. మానవ సమాజం గురించిన తత్వాన్ని వివరించారు. మనది "వైవిద్య" భారత దేశమని, వంగపండు "సజీవం" గానే ఉంటారని తెలిపారు. వంగపండు పాటలను హిందిలోకి అనువదించాలని గద్దర్ యార్లగడ్డలక్ష్మీ ప్రసాద్ ను కోరారు. ఈ సందర్భంగా గద్దర్, ఆర్.నారాయణ మూర్తి, విమలక్క పలు జానపద గేయాలను లయ బద్ధంగా పాడి ఉర్రూతలూగించారు. ఈ సందర్భంగా సాంస్కృతిక శాఖ సంచాలకులు మల్లిఖార్జున, ఎం.ఎల్. ఏ. లు కరణం ధర్మశ్రీ, వాసుపల్లి గణేష్ కుమార్, తిప్పల నాగిరెడ్డి, భాగ్యలక్ష్మి, వి.ఎం.ఆర్.డి.ఎ. చైర్మన్ అక్కరమాని విజయనిర్మల, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సృజనాత్మకత మరియు సంస్కృతి సమితి చైర్ పర్సన్ వంగపండు ఉషా తదితరులు ప్రసంగించారు. ? అనంతరం వంగపండు ప్రసాదరావు జానపద పురస్కారం ప్రముఖ జానపద కళాకారులు "శ్రీ బాడ సూరయ్య" కు అందించి వారిని మంత్రి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఆర్. గోవిందరావు పలువురు అధికారులు పాల్గొన్నారు.





















## డివిజనల్ పంచాయతీ అధికారిణి ఆర్ శిరీష రాణి ఆధ్వర్యంలో సర్పంచులకు సర్టిఫికెట్ లు పంపిణీ

విశాఖపట్నం జిల్లా (నర్సీపట్నం) : డివిజన్ స్థాయిలో జరుగుతున్న మూడు రోజుల శిక్షణా తరగతుల్లో భాగంగా చివరి రోజైన నేడు తేదీ 04.08.2021న బుచ్చయ్య పేట ఎస్ రాయవరం మరియు నాతవరం లలో సర్పంచ్ లకు బుధవారం ఉదయం 9 గంటలకు హార్ట్ ఫుల్ నెస్ సంస్థ వారిచే మెడిటేషన్ క్లాసులను నిర్వహించి సర్పంచులు వారి రోజువారీ కార్యక్రమం లో భాగంగా వచ్చే ఒత్తిడిలను ఏ విధంగా అధిగమించాలి అనే దానిపై ప్రత్యేకమైన తరగతులు తీసుకోవడం జరిగింది. అదే విధంగా విస్తరణ కేంద్రం సామర్లకోట నందు శిక్షణ పొందినటువంటి మాస్టర్ ట్రైనర్స్ చే సర్పంచుల విధులు, పంచాయతీ కి సంబంధించిన ఆర్థిక వనరులు, గ్రామ పంచాయతీ రికార్డు నిర్వహణ గ్రామ స్థాయిలో పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహణ,








జగనన్న స్వచ్ఛ సంకల్పం వంటి అంశాలపై శిక్షణ ఇవ్వడం జరిగింది. చివరి రోజైన ఈ రోజు మహిళా సర్పంచ్ లచే ఇష్టాగోష్టి నిర్వహించి వారి అభిప్రాయాలను సేకరించడం జరిగింది. ఈరోజు మూడు రోజుల పాటు శిక్షణ పొందిన సర్పంచులకు సర్టిఫికెట్లను అందించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో డివిజనల్ పంచాయతీ అధికారిణి ఆర్ శిరీష రాణి , డివిజనల్ డెవలప్మెంట్ అధికారి సత్యనారాయణ మరియు మండల పరిషత్ అభివృద్ధి అధికారి నర్సీపట్నం జయ మాధవి ఈ మూడు రోజుల సర్పంచుల శిక్షణ కార్య క్రమంలో పాల్గొన్నారు.

## నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపట్టరాదు

### సర్పంచ్ కూండ్రపు వి.కె.వెంకునాయుడు



అచ్యుతాపురం : నిబంధనలకు విరుద్ధంగా ఎటువంటి నిర్మాణాలు చేపట్టరాదని సర్పంచ్ కూండ్రపు విమలకుమారి వెంకునాయుడు అన్నారు. బుధవారం సచివాలయంలో వివిఎం ఆర్డిఎ డ్రాఫ్ట్ బృహత్ ప్రణాళిక ప్రతిపాదిత ప్లాన్ ను వారు అవిష్కరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ విఎంఆర్ డిఎ నిబంధనల ప్రకారం నిర్మాణాలు చేపట్టాలని లేకుంటే తీవ్రంగా నష్టపోతారన్నారు.

ఈ కార్యక్రమంలో....

కార్యదర్శి మనోహర్, పంచదార్ల రవి, పెద్దలు తదితరులు ఉన్నారు.

# నమ్మకానికి, విశ్వసనీయతకు గ్రాండ్ అంబాసిడర్‌గా సీఎం జగన్

## డి.సి.సి.బి బ్యాంకు నూతన చైర్ పర్సన్ గా చింతకాయల అనిత ప్రమాణస్వీకారం

### ముఖ్య అతిథిగా పాల్గొన్న పర్యాటక మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు



విశాఖపట్నం : నమ్మకానికి, విశ్వసనీయతకు గ్రాండ్ అంబాసిడర్‌గా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి నిలుస్తారని, పర్యాటక శాఖామంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు తెలిపారు. బుధవారం స్థానిక జిల్లాకేంద్ర సహకార బ్యాంకు ఆవరణలో బ్యాంకు నూతన చైరపడగా నియమించబడిన చింతకాయల అనిత ప్రమాణస్వీకార కార్యక్రమము బ్యాంకు ముఖ్య కార్యనిర్వహణాధికారి డి.వి.ఎస్.వర్మ అధ్యక్షతన జరిగినది. ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ రాష్ట్రములో 135 మంది చైరవర్సన్లలో 50 శాతం మహిళలతే కేటాయించి మహిళా పక్షపాతిగా నిరూపించుకున్నారని, మహిళలు ఎక్కువగా ఎక్కడ గౌరవదింపబడతారో ఆ ప్రాంతము సుభిక్షముగా ఉంటుందని తెలిపారు. ముఖ్యమంత్రి ఎంతో నమ్మకముతో చింతకాయల అనిత ని డిసిసి చైరవదన్‌గా నియమించడం జరిగిందని, ఆయన ఆశయాలను గౌరవించి బ్యాంకును అభివృద్ధి బాటలో నడిపించాలని కోరారు.

ఈ సందర్భంగా నర్సీపట్నం శాసనసభ్యులు ఉమాశంకర్ గణేష్ మాట్లాడుతూ డి.సి.సి.బి చైర్మన్ వదవిని మా నియోజకవర్గానికి కేటాయించడం పట్ల ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. మాజీ యం.యల్.సి. డి.వి.సూర్యనారాయణ రా మాట్లాడుతూ గతములో ఈ బ్యాంకును మా వంశీకులు అభివృద్ధి బాటలో నడిపించారని, అదే విదముగా అనిత బ్యాంకును అభివృద్ధి పథములో నడిపించాలని కోరారు.

అనకాపల్లి పార్లమెంటు నియోజకవర్గ ఇన్ చార్జి డా? కె.విష్ణుమూర్తి మాట్లాడుతూ సుదీర్ఘమైన రాజకీయ కుటుంబము నుండి వచ్చిన అనిత నియామకం పట్ల కృతజ్ఞతలు తెలిపారు.

డి.సి.యం.ఎస్ చైర వర్సన్ వల్లా చింతల్లి మాట్లాడుతూ సి.యం జగన్ మహిళలకు అగ్రతాంబూలముగా నియామకములు చేపట్టడం జరిగిందన్నారు. జిల్లా వ్యవసాయ కమిటీ చైర్మన్ చికాల రామచంద్రరావు మాట్లాడుతూ బ్యాంకు చైర్ పర్సన్ బ్యాంకుపై రైతులకు నమ్మకం కలిగేలా కృషి చేయాలని, పి.ఎ.సి.ఎన్లను బలోపేతం చేయాలని కోరారు.

అనకాపల్లి శాశనసభ్యులు గుడివాడ అమర్ మాట్లాడుతూ ఇల్లాలు బాగుంటే ఇల్లు బాగుంటుందని అన్న నానుడిని సి.యం జగన్ నిజం చేసారని అన్నారు. బ్యాంకును మహిళా ప్రతినిధికి కేటాయించడం ద్వారా బ్యాంకు మరింత అభివృద్ధి చెందడానికి దోహదపడుతుందన్నారు.

గ్రామీణ ప్రాంతానికి ఎంతో చేరువైన ఈ పదవి ద్వారా రైతులకు మరింత సేవ చేసే అవకాశం కలుగుతుందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. చోడవరం శాసనసభ్యులు ధర్మశ్రీ మాట్లాడుతూ డి.సి.సి.బి సంస్థ చాలా విశిష్టమైనదని, సన్న చిన్నకారు రైతాంగానికి అన్నివిధాల ఆదుకోవలసిన అవసరము ఎంతైనా ఉందన్నారు. పాడేరు శాసనసభ్యులు భాగ్యలక్ష్మి మాట్లాడుతూ దేశములోనే మహిళా పక్షపాతి సి.యం గా జగన్ నిలుస్తారని దానికి నిదర్శనం ఇటీవల ప్రకటించిన కార్పోరేషన్ చైరవర్లలే అని అన్నారు.



బ్యాంకు నూతనముగా చైర్‌పర్సన్ గా నియమించబడిన అనిత మాట్లాడుతూ గతములో పంచాయితీ సర్పంచ్ గా, మున్సిపల్ చైర్మన్‌గా ఉన్న అనుభవముతో పాటు జిల్లాలో గల యం.యల్.ఎ లు, ఇతర నాయకులతోను మరియు బ్యాంకు అధికారులతో సంప్రదించి బ్యాంకు అభివృద్ధికి ఇతోధికముగా కృషిచేస్తానని తెలిపారు. ప్రస్తుతం సుమారుగా రూ.1700 కోట్లు ఉన్న బ్యాంకు లావాదేవీలను రూ.2000 కోట్లు వ్యాపారమునకు పెంపుదల చేస్తానని తెలిపారు.

ఈ సందర్భముగా బ్యాంకు నూతన చైర్‌పర్సన్ అనితతో పాటు కమిటీ సభ్యులతో రాష్ట్ర పర్యాటక శాఖామంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమములో గాజువాక శాసనసభ్యుడు తిప్పల నాగిరెడ్డి, మల్లా విజయ్ ప్రసాద్, వి.యం.ఆర్.డి.ఎ చైర్మన్ విజయ్ నిర్మల, పెట్రోకారిడార్ చైర్మన్ చొక్కాకుల లక్ష్మి వెంకటరావు, డిప్యూటీ మేయిర్ సతీష్, ఆరుకు పార్లమెంటు ఇన్-చార్జి శివప్రసాద్, బ్యాంకు నూతన కమిటీ సభ్యులు కె.వరహాలరాజు, మూడెడ్ల మహలక్ష్మి శంకరరావు, ఎ.జమీల్, సి.హెచ్.సత్యన్నారాయణమూర్తి, కశింకోట అప్పారావు, జిల్లా సహకార శాఖా అధికారి ఎన్.డి మిల్టన్, విశాఖపట్నం నగర మహిళా నాయకురాలు పేడాడ రమణి కుమారి, మరియు బ్యాంకు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## డిసిసిబి ద్వారా రైతులకు మరింత మేలు జరిగేలా చూడాలి

### చైర్మన్ మరియు విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె కె రాజు



జిల్లా కేంద్ర సహకార బ్యాంకు చైర్మన్ గా చింతకాయల అనిత పదవీ స్వీకార కార్యక్రమం ఆర్ .అండ్ .బి కూడలి వద్ద నున్న జిల్లా కేంద్ర సహకార ప్రధాన కార్యాలయంలో జరిగింది. కార్యక్రమంలో నెడ్ క్యాప్ చైర్మన్ మరియు విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె కె రాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ డిసిసిబి చైర్మన్ గా చింతకాయల అనిత ని నియమించిన సందర్భంగా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తు న్నామని అన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని అటు రైతులకు మంచి చేసే విధంగా సంస్థ ను మరింత అభివృద్ధి పదంలో నడిపించి ఇటు పార్టీకి , ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు.

## రూ.20వేల లోపు అగ్రిగోల్డ్ డిపాజిటర్లకు 24న చెల్లింపు

అమరావతి: అగ్రిగోల్డ్ బాధితులను ఆదుకునేందుకు సిద్ధంగా ఉన్నామని రాష్ట్ర ప్రభుత్వం ఒక ప్రకటనలో తెలిపింది. రూ.10వేల వరకు ఉన్న డిపాజిట్లను బాధితులకు అందజేసినట్టు తెలిపింది. ప్రస్తుతం రూ.10వేల నుంచి రూ.20వేల లోపు ఉన్న అగ్రిగోల్డ్ డిపాజిట్ దారులకు వారి బ్యాంకుఖాతాలో ఈనెల 24న సీఎం చేతులమీదుగా జమ చేస్తారని వెల్లడించింది. అర్హులైన అగ్రిగోల్డ్ ఖాతాదారులు.. డిపాజిట్లకు సంబంధించిన ఒరిజినల్ పత్రాలు, చెక్కు, పే ఆర్డర్, రశీదులు, బ్యాంకు పాస్‌బుక్, ఆధార్ కార్డులను సంబంధిత గ్రామ, వార్డు సచివాలయాల్లో సమర్పించాలని తెలిపారు. ఎవరైనా డిపాజిట్ దారుడు మరణిస్తే లీగల్ హెయిర్ సర్టిఫికెట్ చూపాలని, నగదును వారి చట్టబద్ధ సంబంధికుల బ్యాంకు ఖాతాలో జమచేస్తామని ప్రభుత్వం తెలిపింది. ఒక డిపాజిట్ దారుడు ఒక క్లెయిమ్‌కు మాత్రమే అర్హులని తెలిపారు.



## నగరంలో పశువుల పెంపకం దారులకు

# లైసెన్సు తప్పనిసరి

### - జివిఎంసి మేయర్ గొలగాని హరి వెంకట కుమారి

విశాఖపట్నం : నగరంలో పాడి పశువుల పెంపకం దారులకు లైసెన్స్ తప్పనిసరని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి అన్నారు. మంగళవారం ఆమె ఆరిలోవ లోని క్యాంపు కార్యాలయంలో నగరంలోని పశు, పందుల పెంపకం దారులతో అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ నగరంలో పశువులు విచ్చలవిడిగా వదలివేయడం వలన రోడ్లను, పార్కులను పాడు చేయడంతో పాటు, ప్రజలకు అసౌకర్యం కల్పిస్తున్నాయని, అందుకు పాడి పశువుల పెంపకం దారులు పశువులను వారి వారి స్థలంలోనే ఉంచుకోవాలని, ఎట్టి పరిస్థితులలోనూ బయటకు వదల రాదనీ బయటకు వదిలిన యెడల పశువుకు రూ.3,000/- అపరాధ రుసుం వసూలు చేస్తారని మేయర్ తెలిపారు. జివిఎంసి పరిధిలోని పందులు పెంపకం నిషేదించడం జరిగిందని, జనవాసానికి దూరంగా నగరం వెలుపుల పందులు పెంచుకోవాలని లేని యెడల వాటిని జివిఎంసి ప్రజారోగ్య శాఖ వారు చంపుతారని మేయర్ తెలిపారు. ప్రతీ పశు పెంపకం దారుడు జివిఎంసి నుండి అనుమతి పొంది, వారు సూచించిన ప్రాంతాలలోనే పెంచాలన్నారు. ప్రతీ సంవత్సరం లైసెన్స్ రెన్యువల్ చేసుకోవలేనని మేయర్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో పశువర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టరు ఉషా రాణి, ప్రధాన వైద్యాధికారి కె.ఎస్.ఎల్.జి. శాస్త్రి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## పంచ్ విసిరి.. ఆడపిల్లలకు ప్రేరణగా నిలిచావ్..!

- టోక్యో ఒలింపిక్స్ బాక్సింగ్‌లో యువ సంచలనం లవ్లీనా బొర్గొహెన్
- కాంస్య పతకాన్ని అందించిన బాక్సర్‌పై ప్రముఖుల ప్రశంసలు



దిల్లీ : టోక్యో ఒలింపిక్స్‌లో పతకం సాధించిన భారత మూడో బాక్సర్‌గా నిలిచి.. అస్సాం అమ్మాయి లవ్లీనా బొర్గొహెయిన్ చరిత్ర సృష్టించింది. అరంగేట్రంలోనే అద్భుత ప్రదర్శన చేసి.. కాంస్య పతకాన్ని ముద్దాడింది. ఈమె స్ఫూర్తిదాయకపోరాటంపై ప్రముఖులు ప్రశంసలు కురిపిస్తున్నారు. లవ్లీనా బొర్గొహెయిన్‌కు అభినందనలు. మీ కృషి, దృఢ సంకల్పంతో దేశం గర్వపడేలా చేశారు. ఒలింపిక్స్‌లో కాంస్య పతకాన్ని సాధించి యువతకు స్ఫూర్తిగా నిలిచారు. మరీ ముఖ్యంగా సవాళ్లతో పోరాడి, కలల్ని సాకారం చేసుకోవాలనే ఆడపిల్లలకు మీ విజయం ప్రేరణనిస్తుంది...

రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్

ఒలింపిక్స్‌లో కాంస్య పతకం సాధించిన లవ్లీనాకు నా అభినందనలు. ఆమె దేశం మొత్తం గర్వపడేలా చేశారు.

ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు

లవ్లీనా బొర్గొహెయిన్ అద్భుతంగా పోరాడావు. నీ విజయం ఎంతోమంది భారతీయులకు స్ఫూర్తినిస్తుంది. లవ్లీనా చూపిన తెగువ, సంకల్పం అద్భుతం. దేశానికి కాంస్య పతకం అందించినందుకు కృతజ్ఞతలు. భవిష్యత్తులో మరిన్ని విజయాలతో దూసుకెళ్లాలి..

ప్రధాని నరేంద్ర మోదీ

లవ్లీనా.. నువ్వు అత్యుత్తమంగా పంచ్ విసిరావు. నువ్వు సాధించిన విజయం పట్ల భారత్ గర్వంగా ఉంది. అరంగేట్రంలోనే పతకం సాధించావు. నీ ప్రయాణం ఇప్పుడే ప్రారంభమైంది. గొప్పగా పోరాడావు..

క్రీడా శాఖ మంత్రి అనురాగ్ ఠాకూర్

ఒలింపిక్స్‌లో కాంస్య పతకాన్ని సాధించిన అస్సాం బిడ్డకు నా అభినందనలు. అస్సాం చరిత్రలో నీ పేరు సువర్ణాక్షరాలతో లిఖిస్తారు. నీ అద్భుత విజయానికి దేశం మొత్తం గర్వపడుతోంది...

అస్సాం ముఖ్యమంత్రి హిమంత విశ్వ శర్మ


లవ్లీనా..నువ్వు దేశం మొత్తం గర్వపడేలా చేశావు. కాంస్య పతకాన్ని సొంతం చేసుకున్నందుకు నీకు అభినందనలు. నీ విజయం పట్ల మేం గర్వంగా ఉన్నాం..

కేంద్రమంత్రి కిరణ్ రిజిజు

# ఇక 'పసిడి' పట్టే..

## భారత్‌కు కనీసం రజతం ఖాయం చేసిన కుస్తీవీరుడు రవి

### తొమ్మిదేళ్ల తర్వాత రెజ్లింగ్‌లో ఫైనల్‌కు భారత రెజ్లర్



టోక్యో: భారత రెజ్లర్ రవి కుమార్ దహియా అద్భుతం చేశాడు. రెజ్లింగ్ 57 కిలోల విభాగంలో ఫైనల్ చేరుకున్నాడు. భారత్‌కు కనీసం రజతం ఖాయం చేశాడు. ప్రత్యర్థి తనపై ఆధిపత్యం చలాయిస్తున్న వేళ.. అనూహ్యంగా పుంజుకున్న రవి 'విక్టరీ బై ఫాల్' పద్ధతిలో స్వర్ణ పోరుకు అర్హత సాధించాడు. 7-9 తేడాతో కజక్‌స్థాన్ కుస్తీవీరుడు సనయెవ్ నురిస్లామ్‌ను ఓడించాడు. తొలి రెండు మ్యాచుల్లో ప్రత్యర్థులపై తిరుగులేని విజయాలు అందుకున్న రవికి సెమీస్‌లో కఠిన పరీక్షే ఎదురైంది. నురిస్లామ్ మొత్తంగా ఆధిపత్యం చెలాయించాడు. తొలుత రిఫరీ నిర్దేశించి 30 సెకన్లలో రవి పాయింటు తేకపోవడంతో ప్రత్యర్థి 1-0తో ఆధిక్యంలోకి వెళ్లాడు. అంతలోనే పుంజుకున్న రవి ప్రత్యర్థిని పడగొట్టి 2 పాయింట్లు అందుకున్నాడు. 2-1తో మొదటి పిరియడ్‌ను ముగించాడు. ఇక కీలకమైన రెండో పిరియడ్‌లో రవి రెండు కాళ్లను ఒడిసిపట్టిన నురిస్లామ్ అతడిని మెలికలు తిరిగేలా చేశాడు. దాంతో వరుసగా 2, 2, 2, 2 పాయింట్లు సాధించాడు. 9-2తో తిరుగులేని ఆధిక్యంలోకి వెళ్లాడు. ఇక రవి గెలవడం కష్టమేనన్న పరిస్థితి తలెత్తింది. అప్పుడే ఓ అద్భుతం జరిగింది. ప్రత్యర్థిపై దూకుడుగా ఆడిన రవి 1, 2 ,2 పాయింట్లతో స్కోరును 7-9కి తగ్గించాడు. అప్పుడే నురిస్లామ్ గాయపడటం రవికి కలిసొచ్చింది. ఇదే అదనుగా అతడిని పడగొట్టిన రవి.. పూర్తిగా 30 సెకన్లపాటు లేవకుండా రింగులోనే అడ్డుకోగలిగాడు. విక్టరీ బై ఫాల్ పద్ధతిలో ఫైనల్‌కు చేరుకున్నాడు. అఖండ భారతావనిని మురిపించాడు. భారత్ నుంచి రెజ్లింగ్‌లో ఫైనల్ చేరిన రెండో ఆటగాడు రవి కుమార్. అంతకు ముందు సుశీల్ కుమార్ 2008 బీజింగ్‌లో కాంస్యం గెలిచాడు. 2012 లండన్ ఒలింపిక్స్‌లో ఫైనల్‌కు చేరుకొని రజతంతో మురిపించాడు. 2012లో యోగేశ్వర్ కాంస్యం గెలిచాడు. తొమ్మిదేళ్ల తర్వాత రవి రూపంలో భారత రెజ్లర్ ఫైనల్ చేరడం ప్రత్యేకం.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS .,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com